# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 273 (కాంప్లిమెంటరీ కాపీ) 06-7 - 2024 పేజీలు : 12

Digital Edition


## కేసీఆర్ కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు



ప్రజా గొంతుక న్యూస్/హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్కు, బీఆర్ఎస్ పార్టీకిమంత్రి సీతక్క లీగల్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని సీతక్క నోటిసులు జారీ చేశారు. 'ఇందిరమ్మ రాజ్యం.. ఇసుకాసురుల రాజ్యం' ప్రతిష్టకు భంగం కలిగేలా ఉందని సీతక్క ఆరోపించారు. వంద కోట్లకు పరునష్టం దావా వేసిన మంత్రి సీతక్క.. బేషరతుగా లిఖిత పూర్వక క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో పోస్టులు పెట్టారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఇది పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు 'ఫార్మా' పరిశ్రమ వెన్నుముక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

ఆరోగ్య సంరక్షణకు 'ఫార్మా' పరిశ్రమ వెన్నుముక లాంటిదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఇది మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మందులు ఎగుమతి చేస్తున్నామన్నారు. తమది పారిశ్రామిక ఫ్రెండ్లీ గవర్నమెంట్ 24 గంటలు తమ క్యాబినెట్ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఏ పరిశ్రమకు ఎలాంటి సమస్య రానివ్వమన్నారు. ఓఆర్ఆర్. ఆర్ఆర్ఆర్ మధ్యలో ఫార్మా క్లస్టర్లు నిర్మించి.. ఈ పరిశ్రమను ప్రోత్సహిస్తామన్నారు. పరిశ్రమలకు విద్యుత్తు, నీటి సమస్య లేదని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతున్నామని అన్నారు.

## వైయస్సార్ విగ్రహం ధ్వంసంలి



ప్రజా గొంతుక /మన్యం జిల్లా:

పార్వతీపురం మన్యం జిల్లాలో వీరఘట్టం మండలంలో తూడిలోని వైయస్సార్ విగ్రహాన్ని దుండగులు 2రోజుల క్రితం పాక్షికంగా ధ్వంసం చేసిన విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. గ్రామంలోని సచివాలయం గేటును విరగొట్టి సమీపంలో ఉన్న పంట పొలాల్లో విసిరేశారని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనలపై పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వీరఘోట్టం ఎస్.ఐ కళాదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నేడు తెలంగాణ, ఏపీ సీఎంలు భేటీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రజాభవన్ వేదికగా శనివారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు భేటీ కానున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సీఎం రేవంత్ తో ఎంపీ అర్వింద్ భేటీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ భేటీ అయ్యారు. ఈనెల 7న జరిగే తన తండ్రి, దివంగత నేత డి.శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు రావాలని సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు బంజా రాహిల్స్లోని నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ మృతికి ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంతాపం ప్రకటించి.. డీఎస్ సతీమణి విజయలక్ష్మికి సంతాప లేఖ రాశారు. ఈ లేఖలపై ఎంపీ అర్వింద్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబం పట్ల సానుభూతి తెలిపినందుకు తాను హృద యపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాని ప్రధాని మోడీ, రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ అర్వింద్ ట్వీట్ చేశారు.

## పేదోడిపై రీఛార్జ్ భారం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ప్రతి ఇంటికి నిత్యవసర అవసరాల్లో, వాడుకలో మొబైల్ ఒకటి మారిపోయింది. అందులో ప్రతి ఇంటిలో రెండు నుండి మూడు మొబైల్ ప్రతి ఇంటిలో ప్రతి మనిషికి ఒక మొబైల్ ఈ కాలంలో వాడుతున్నారు. రీఛార్జ్ పేరిట ఒక్కసారిగా మూడు కంపెనీలు, సుమారు 25 పెంచడంతో పేదోడిపై అధిక భారం పడనున్నది. కేంద్రంలో మోడీ మూడోసారి పీఠం మీద కుదురుకున్న కొద్దిరోజులకే ప్రయివేటు టెలికం కంపెనీలు మొబైల్ రీఛార్జి ధరలను భారీగా పెంచి, ప్రజలపై రూ.20 వేల కోట్ల భారాన్ని మోపాయి. ఈ భారాల మోతకు తొలుత జియో ఉపక్రమించగా, ఎయిర్‌టెల్, వోడా దానిని అనుసరించాయి. నిర్వహణ వ్యయానికి తగ్గట్టుగా ధరలను పెంచటం అనివార్యమైందని అవి బయటికి ప్రకటించినా %-% జనం మొబైల్ అవసరాన్ని లాభాల మూటలుగా మార్చుకోవటమే వాటి అసలు ఉద్దేశం. ప్రజలకు ఈ భారాల మోత లేకుండా ఉండాలీ అంటే బిఎస్ఎన్ఎల్ 5జి సేవలతో బలంగా విస్తరించాలి. అందుకు కేంద్ర ప్రభుత్వం తగిన అనుమతులూ, సహాయ సహకారాలూ అందించాలి. ప్రయివేటు టెలికం కంపెనీల ధరల దూకుడుకు కళ్లెం వేయటం బిఎస్ఎన్ఎల్ బలోపేతం కావటం ద్వారానే సాధ్యం

## తాపీ పట్టిన రాహుల్ గాంధీ



ప్రజా గొంతుక న్యూస్ ఢిల్లీ:

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కాసేపు తాపీమేస్త్రి అవతారం ఎత్తారు. భవన నిర్మాణ కార్మికులతో కలసి పార, తాపీ పట్టుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో సిమెంట్ లో నీళ్లుపోసి కలపడంతోపాటు తాపీతో మెట్ల నిర్మాణం చేపట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలను కాంగ్రెస్ పార్టీ తమ అధికా రిక 'ఎక్స్' ఖాతాలో పంచుకుంది. కార్మికులు తమ చేతులతో దేశాన్ని నిర్మిస్తున్నారని తెలిపింది. ఢిల్లీలోని గురు తేజ్ బహ దూర్ నగర్ లో కొందరు భవన నిర్మాణ కార్మికులను రాహుల్ గురువారం సాయంత్రం కలిశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాసేపు వారితో కలిసి భవన నిర్మాణ పనుల్లో పాలుపంచు కున్నారు..

## ఆర్టీసి బస్సులో ప్రసవం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్బీబీ

ఆర్టీసి బస్సులో ప్రసవం చేసిన సిబ్బందికి , మహిళా ప్రయాణికులకుమంత్రి పొన్నం ప్రభాకర్, అభినందించారు.

హైదరాబాద్ బహదూర్ పురలో టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి ప్రసవం చేసిన ముషీరాబాద్ డిపో కండక్టర్ సరోజ, మహిళా ప్రయాణికులకు నా అభినందనలు. సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్లే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు.వారికి సరైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు.

సామాజిక సేవలో ఆర్టీసీ సిబ్బంది ఉండటం అభినందనీయం అన్నారు



## శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారం రోజులుగా అనేక కార్యక్రమాలలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన ఆనంద్ కృష్ణారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 05





బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి అధ్యర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారం రోజులుగా అనేక కార్యక్రమం ల్లో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పిలుపు మేరకు బొల్లారం మునిసిపల్ కుడి కుంట చెరువు కాలేనం అండ్ గ్రీన్లో భాగంగా చెత్త తొలిగించి పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమం బొల్లారం బిజెపి అధ్యక్షుడు కె.జి.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింద ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మేఘనా రెడ్డి శ్రీకాంత్ చారి మరియు కార్యకర్తలు

## జడ్పీ వైస్ చైర్మన్ శ్రీ కుంచాల ప్రభాకర్ సన్మానించిన మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 05

ఈరోజు జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో జిన్నారం జడ్పిటిసి,జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మంత్రివర్యులు దామోదర రాజనరసింహా ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెట్కార్ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి చింత ప్రభాకర్ సంజీవరెడ్డి మాణిక్యరావు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## జ్యుడీషియల్ మెజిస్టిక్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవన పరిసరాలను క్లీన్ చేపిస్తున్న జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీధర్ రెడ్డి..

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూలై 05



5-07-24 తేదిన సంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి జిన్నారం మండల కేంద్రంలో ప్రారంభం కానున్న కోర్టు భవనాన్ని పర్యవేక్షించడానికి వస్తున్న సందర్భంగా కోర్టు ఆవరణలో ఉన్న పరిసరాలను క్లీన్ చేయించడం జరిగింది. త్వరలో కోర్టు మండల కేంద్రంలో ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు కోరాబోయిన నరేష్. బూమని వెంకటేష్ నర్సింలు దుపాల వెంకటేష్ మహేష్ ప్రవీణ్ సత్యనారాయణ. నాయకులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ కార్యాలయంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆత్మీయ వీడ్కోలు సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 05



సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో చివరి ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు గ?దామోదర్ రాజన్న మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఘనంగా సల్వాతో సన్మానించి షీల్డ్ బహుకరించడం జరిగింది

ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నను ఎంపీపీ గా చేసిన ఎంపీటీసీలు జిన్నారం మండల గ్రామ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని అన్నారు. ఎంపీపీ పదవిలో కొనసాగినన్ని రోజులు జిన్నారం మండల ప్రజల కొరకు మండల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డానని. నేను ఎంపీపీ గా 4 సం ల 6నెలలు ప్రతిపక్ష పార్టీలో ఉన్న పార్టీలకతీతంగా జిన్నారం మండల అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత చేరువగా సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లి ప్రజలకు లబ్ధి చేకూర్చేలా చేస్తామని అన్నారు. ఎంపీపీ పదవిలో ఉన్నన్ని రోజులు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకొని ప్రజా సంక్షేమ పథకాల కోసమే పాటుపడ్డామని వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత పగ ప్రతికారాలకు ఎక్కడ తావునీయకుండా చూసుకున్నానని తెలిపారు. ఎంపీపీ పదవి కాలంలో ఉన్నన్ని రోజులు జిన్నారం మండలంలోని అధికారులు తనకు సహకారాలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాలు ఎంపీపీగా కొనసాగించినందుకు ఎంపిటిసి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ పదవిలో ఐదు సంవత్సరాల పదవి కాలం లో అనేక ఆటుపోట్లు ఎదురుపడిన ఎక్కడ తగ్గకుండా ప్రజల శ్రేయస్సు కోసం జిన్నారం మండల అభివృద్ధి కోసం ముందుకు వెళ్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేశానని గుర్తు చేశారు

## అక్రమ అరెస్టులతో నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరు

అక్రమ అరెస్టులతో నిరుద్యోగుల ఉద్యమాన్ని ఆపలేరు:మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 05 (చిక్కిరి శ్రీకాంత్)



జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 7 నెలలు గడుస్తున్నా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు అని... నిరుద్యోగుల గోసను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని మాజీ విద్యశాఖ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు సబితాఇంద్రారెడ్డి మండిపడ్డారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలపడానికి వెళ్తున బీఆర్ఎస్ విద్యార్థి మరియు యువజన నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్ కి రాష్ట్ర ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**మానుపాటి బిక్షమయ్య నల్గొండ జిల్లా అధ్యక్షుడు**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//**



నల్గొండ లోని ఎరుకల సంఘం ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మానుపాటి బిక్షమయ్య ప్రధాన కార్యదర్శి కందుల అంజయ్య రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసినందు గాను ఈ ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నల్గొండ జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని ఎరుకల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి వ్యక్తి తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతడి కుమార్ కి ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు రుద్రాక్ష అంజయ్య జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ యువజన నాయకులు కూతాటి శ్రీను మానుపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర ఆణిముత్యాలకు.. సన్మాన. అభినందన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//తిరుమలగిరి//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో విద్యానభ్యాసించిన రంగుండ్లతండ మరియు ఎల్లాపురంతండ కి చెందిన అంగోతు రవి నాయక్ -పద్మల కుమారుడు అంగోతు నంద మరియు రమావత్ స్వామి నాయక్ -మంగిల కుమారుడు రమావత్ సర్దార్ లు క్రితం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో 10/10 జి పి ఎ సాధించండం తో పాటు ఐఐటీ బాసర లో సీటు సాధించడం జరిగినది ప్రభుత్వ పాఠశాల లో చదువుకుంటూ జి పి ఎ 10/10 సాధించడం గొప్ప విషయం అని వారిని పై చదువులకి ప్రోత్సాహించాలని భవిష్యత్తు లో మంచి స్థాయిలో ఉండేలా మన వంతు సహకారన్ని అందించాలని ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ విద్యార్థుల ని శాలువ,పూలమాల,షీల్డ్ తో సత్కారించి ఒక్కొక్కరికి 5,000/- క్యాష్ అవార్డు అందజేయడం జరిగినది









ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి రావాలంటే చదువు ఒక్కటే మార్గం అని పేద వర్గాలలో వెలుగులు విద్య ద్వారానే సాధ్యం అని గత 14 సంవత్సరాలు గా విద్య -ఉపాధి కి సంబంధించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నందు నాయక్ మరియి సర్ధార్ నాయక్ లు భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని రెక్కల కష్టం తో తమ కుమారులు ను చదివించుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల కష్టం ఆదర్శనీయం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సార్,వినయ్ కుమార్,అమృతయ్య,జార్జ్,జటవత్ భాను, మాజీ సర్పంచ్ భిక్షం నాయక్,మాజీ ఎంపిటిసి దేవ్ నాయక్, నాయకులు కుర్రం శంకర్ నాయక్,పాస్టర్ బాలు నాయక్, రవి యాదవ్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్,శేఖర్ గౌడ్,మోకారల అనిల్, వట్టే మోహన్ రాజ్ యాదవ్, అంగోతు శివ నాయక్,పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాగొంతుక జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు





**షాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన్మదిన కార్యక్రమం నిర్వహించడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది**

**పజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 05 (చిక్కిరి శ్రీకాంత్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పెద్దపులి నాగారం గ్రామంలో ప్రజా గొంతుక మహేశ్వరం నియోజకవర్గం రిపోర్టర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# నాటిన మొక్కలు అన్నిటిని కూడా సంరక్షించాలి

## - ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిది**

ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని స్థానిక దాసరి పద్మ హనుమయ్య జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓదెల మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ,, వన మహోత్సవం కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించాలని, నాటిన మొక్కలు అన్నిటిని కూడా సంరక్షించాలని పిలుపునిచ్చారు ఆ తర్వాత పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను పరిశీలించి, పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడినారు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంపీడీవో తిరుపతి,ఎంపీ ఓ భాస్కర్,ఏపీఎం లతా మంగేశ్వరి పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్ ప్రధానోపాధ్యాయులు ఎర్ర రమేష్,ఇన్చార్జ్ ఏపీవో శ్వేత టెక్నికల్ అసిస్టెంట్ జనార్ధన్ పిడి విష్ణు,గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పునర్వసు,నక్షత్రంసందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం....



## ఆలయమేనేజర్,సురేందర్ రాజు...

**ప్రజాగొంతుకన్యూస్జిల్లాస్టాఫ్రిపోర్టర్గద్వాల్జిల్లా** జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లిమండలం,కృష్ణానదితీరానవెలిసిన,శ్రీబీచుపల్లిపుణ్యక్షేత్రంలోశ్రీకోదండరామస్వామిదేవస్థానంనందుజులై06. 2024,శనివారంపునర్వసునక్షత్రంసందర్భంగాశ్రీసీతారాములవారికళ్యాణం,జరుగుననీఆలయంమేనేజర్,సురేందర్,రాజుభక్తజనులందరికీతెలియజేశారు. కళ్యాణమునకుభక్తులుఅధికసంఖ్యలోపాల్గొనిస్వామివారికల్యాణమహోత్సవాన్నికనులారావీక్షించిఆనందించగలరని,తెలియజేస్తూ,కళ్యాణం,అనంతరంస్వామివారితీర్థప్రసాదాలుస్వీకరించిస్వామివారికృపకుపాత్రులుకాగలరనీ,అలాగేభక్తులందరికిపాలకమండలిఆధ్వర్యంలోఅన్నప్రసాదకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయమేనేజర్,సురేంద్ర రాజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

పలు స్వచ్ఛంద సేవ సంస్థలలో పాల్గొంటున్న శ్రీకాంత్

ప్రజాగొంతుక //ప్రతినిధి//మహేశ్వరం//జూలై 05 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ గా రాజకీయాలకు అతీతంగా ఎన్నో వార్తలు రాస్తున్నా నేతకు జన్మదిన శుభాకాంక్షలు టిఎస్ఎస్ఓ విద్యార్థి విద్యార్థులు పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం మీకున్న లక్షణం అన్న

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పదవి చేపడుతూ.. రైతుల కష్టాలు తెలుసుకునే నేతకు జన్మదిన శుభాకాంక్షలు ఎర్ర నవీన్ కుమార్ అమీర్పేట్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మరియు అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ బాలరాజు మరియు అమీర్పేట్ గ్రామ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ షఫీ జానీ ఈ యొక్క పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని హృదయపూర్వకంగా కోరుతున్నాము జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్





# మాజీ ఎమ్మెల్యేను కలిసిన ప్రజలు, నాయకులు..

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అశ్రద్ధ వహించకూడదని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద కలిశారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే కు అందజేశారు.



# డ్రైవర్, పై, చర్యలుతీసుకోవాలనీ...

## ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం అందజేసిన బీఎస్పీ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

ఆర్టీసీబస్సులోప్రయాణిస్తున్నమహిళాప్రయాణికురాలనుఅగౌరవంగా మాట్లాడినడ్రైవర్,వెంకటన్నపైచర్యలుతీసుకోవాలనిబహుజన్,సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగురాంబాబుఅన్నారు. అదేవిధంగాబస్సులోప్రయాణించేఇతరప్రయాణికులనుసైతంపరుషపదజాలంతో మాట్లాడడం జరుగుతుందని ఆకే పోగురాంబాబుఅన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆర్టీసీ డిఎం మంజులకు పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రంసమర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ, ప్రతి నిత్యము ఆర్టీసీ బస్సు గద్వాలడిపోనుండివావిలాలమీదుగాశాంతినగర్ కువెళుతుందని,ఈక్రమంలోడ్యూటీలోడ్రైవర్ వెంకటన్న ఉన్నప్పుడు ప్రయాణికులను అసభ్య పదజాలంతోదూషిస్తున్నారని ప్రయాణికులు తమకువిన్నవిస్తున్నారనిరాంబాబు పేర్కొన్నారు. మహిళాప్రయాణికులను సైతంఅగౌరవంగామాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. క్రితంలోఆర్టీసీ డిఎంకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదనిరాంబాబుతెలియజేశారు. డ్రైవర్,వెంకటన్నడ్యూటీలో ఉన్నప్పుడు ప్రయాణికులు బస్సులో ప్రయాణం చేయాలంటేనే భయాందోళనలకుగురవుతున్నారని రాంబాబు తెలిపారు. ఈ సమస్యపై ఆర్టీసీ ఎండీ.సజ్జనార్ కు కూడా ట్విట్టర్ ద్వారా పిర్యాదు చేశామని ఆకే పోగు.రాంబాబుఅన్నారుప్రయాణికులపైఅమర్యాదపూర్వకమైన ప్రవర్తన ఉన్న ఇలాంటి డ్రైవర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్టీసీడిఎంకువిన్నవించారు. వినతిపత్రంసమర్పించినవారిలోబహుజన్సమాజ్పార్టీజిల్లాఉపాధ్యక్షులుమణికుమార్,గద్వాలనియోజకవర్గఉపాధ్యక్షులుసవరన్నతదితరులు పాల్గొన్నారు.




# విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

50 ఏళ్లు నిండిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి పెన్షన్



**ప్రజా గొంతుక ఓదెల :**

ఓదెల శుక్రవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవల్లి ఈశ్వర్. శ్రీమన్నారాయణ. నూతి శంకర్. బ్రాహ్మండ్ల పల్లి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఓదెల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘానికి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ. ఉపాధ్యక్షునిగా నాగుల మల్యాల రమేష్ చారి. ప్రధాన కార్యదర్శిగా తాటికొండ వెంకటేశ్వర్లు. కోశాధికారిగా నాగుల మల్యాల లక్ష్మణ చారి ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది సంఘానికి సలహాదారులుగా పోలోజు రమేష్ బ్రాహ్మడ్ల పల్లి భీమయ్య నియమించినారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ,, సంఘానికి ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు అందిస్తున్నాని అన్నారు అధ్యక్షున్ని సంఘ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించినారు అలాగే ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నాగవేల్లి ఈశ్వర్ మాట్లాడుతూ,, విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా ఎంతో వెనుకబడినారానీ మార్కెట్లో రెడీమేడ్ వస్తువులు రావడంతో విశ్వబ్రాహ్మణులకు చేతినిండా పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసినారు విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 50 ఏళ్లు నిండిన ప్రతి విశ్వబ్రాహ్మణునికి పెన్షన్ మంజూరు చేయాలని అలాగే సబ్సిడీ కింద పనిముట్లు అందజేయాలని స్థానిక ఎమ్మెల్యే ను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో. బి సత్యనారాయణ. ఎన్ శ్రీనివాస్. రమణాచారి. శ్రీరాముల శ్రీనివాస్ .ప్రతాప్ . రఘుపతి . మల్లయ్య .రాకేష్. రాజు.బాలకృష్ణ. నూతి కృష్ణ. రమేష్. ఏ ద్రో జు నారాయణ. మహేందర్.ఈశ్వర్ .వెంకటస్వామి. తాటికొండ శంకరయ్య. రామయ్య. దశరథం తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎంపిటిసి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో

# చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 05 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపల్లి నాగారం ఏనుగు చెరువు తండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ మాజీ స్కూల్ చైర్మన్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రజా గొంతుక జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.... ఈ యొక్క కార్యక్రమంలో.... డాక్టర్.రమేష్ నాయక్, ఏనుగు చెరువు తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, రఘునాయక్, దేవదాయ శాఖ ఉపాధ్యక్షులు రవి నాయక్, పెద్ద తండా ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు







ప్రజా గొంతుక
శనివారం06 జులై2024

## 8వ, వార్డులో స్వచ్ఛ శుక్రవార కార్యక్రమం...

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



పెద్దపల్లి ప్రతినిత్యం నిర్వహించే పారిశుధ్య కార్యక్రమాలే కాకుండా 8వ,వార్డు పరిధిలో కౌన్సిలర్ భాగ్యలక్ష్మి గెలిచిన నాటినుండి నేటివరకు ప్రతి రోజూ నిర్వహించే పారిశుధ్య పనులకు భిన్నంగా వార్డు పరిధిలోని ఒక్కో ఏరియాను ఎంచుకొని స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహిస్తూ డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ, పిచ్చి మొక్కలను తొలగింపు చేయిస్తూ బ్లీచింగ్ పౌడర్ ను చల్లిస్తూ క్లోరినేషన్ పనులను నిర్వహిస్తూ దోమలు వృద్ధి చెందకుండా చేస్తు ప్రజలకు స్వచ్ఛ మైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే కౌన్సిలర్ భాగ్యలక్ష్మి పిలుపు మేరకు ఈ శుక్రవారం 8వ, వార్డు పరిధిలోని వరలక్ష్మి ట్రేడర్స్ గల్లీలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించి క్లోరినేషన్ పనులను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాముడు వార్డు వర్క్ ఇన్స్పెక్టర్ రాముడు,వార్డు ఇన్చార్జి గద్దల శ్రీనివాస్ అల్కా జవాన్ కర్నాకర్ సిబ్బంది ఆసంపల్లి ఎల్లమ్మ, ఈర్ల భూమయ్యలు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు వెంటనే తీర్చాలి

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కమిటీ మేరకు ఆత్మకూరు మండలం నుంచి బిజెపి యువ మోర్చా నాయకులు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు . పోలీస్ స్టేషన్లో కూడా బిజెపి యువ మోర్చా నాయకులు ప్లకార్డులను పట్టుకొని నిరసన తెలిపారు . ఈ సందర్భంగా బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్య లు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు . అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ ని విడుదల చేస్తామని చెప్పి 7 నెలలు అయితున్న ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోక పోవడం చాలా బాధాకరమని అన్నారు . యువత పక్షాన బిజెపి యువ మోర్చా నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్ , బిజెపి యువ మోర్చా మండల అధికార ప్రతినిధి సూర్య ప్రకాష్ , బిజెపి యువ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ బండారి సాయి కుమార్ , బిజెపి యువ మోర్చా కార్యదర్శి వనం మధు తదితరులు పాల్గొన్నారు .




## వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### కట్టపై ఉన్న ప్లే ఏరియా దగ్గర చెట్లు నాటిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 5 (చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “వన మహోత్సవం” కార్యక్రమంలో భాగంగా కట్ట పైన ఉన్న ప్లే ఏరియా దగ్గర మొక్కలను నాటిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,కార్పోరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ మరియు మీర్ పెట్ మహిళ అధ్యక్షురాళు ళ్ళ విజయలక్ష్మి, సునీత బాలరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు శ్రీను నాయక్,నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ చంద్రశేకర్, డి.ఈ.ఈ వెంకన్న,ఏ.ఈ.ఈ శ్రీనివాసులు, యఫ్.ఆర్.ఒ సుదీర్, ఆర్. ఒ అంజన్ రెడ్డి మరియు నగరపాలకసంస్థలోని అన్ని విభాగాల సిబ్బంది,మీర్ పెట్ బి.ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు





## పశువులలో లోఫియా వ్యాధిని గుర్తించి టీకాలు వేయించాలి

### -వెటర్నరీ డాక్టర్ సునీల్

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 05/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని నూర్జాన్ పల్లి గ్రామంలో ప్రజ్వల్ మారి సంస్థ ఆధ్వర్యంలో 175 పశు వులకు టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ సునీల్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ముద్ద చర్మవ్యాధి నివారణకు టీకాలు వేయడం జరిగిందని తెల్ల పశువులలో ఈ వ్యాధి ఎక్కువగా ప్రబలుతుంది కావున రైతులు సకాలంలో గుర్తించి చర్మం మీద ముద్దగా ఏర్పడినప్పుడు సకాలంలో టీకాలు వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా మరి సంస్థ అధ్యక్షులు వంశీ రైతులు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపించే అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని వివిధ ఆర్గనైజేషన్ల నాయకులను నిన్న అర్ధరాత్రి నుంచి అక్రమ అరెస్టులు చేపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడమే కాకుండా ఈరోజు ఉద్యోగాలు రాని నిరుద్యోగులు మరియు వివిధ ఆర్గనైజేషన్ల నాయకులు కలిసి ప్రశ్నించడానికి వెళుతుంటే యావత్ తెలంగాణ నలుమూలల నిరుద్యోగులను వివిధ ఆర్గనైజేషన్ నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్ అని అన్నారు. రేవంత్ రెడ్డి గారు మీకు నిరుద్యోగులు వివిధ ఆర్గనైజేషన్ నాయకులన్న ఎందుకు ఇంత భయం మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేపించిన ఎంతమందిని జైల్లో పెట్టిన వెనక్కు తగ్గే ప్రసక్తి లేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరిస్తా ఉన్నాము అని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాము, బి ఆర్ ఎస్వి టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్, సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం, పసునూటి వెంకటేష్ కెన్ని, కొత్త గణపతి రెడ్డి, డివైఎఫ్ఐ జమ్మికుంట అధ్యక్షులు కరంకొండ శ్రావణ్ కుమార్. నాయకులు పాల్గొన్నారు.




## ఎల్లంకి మహేష్ ని అర్ధరాత్రి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం.

సుద్దాల సాయికుమార్

వలిగొండ జులై 5 ప్రజా గొంతుక ప్రతినిధి




ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ను. అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ అన్నారువిద్యార్థి , యువజన నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులు కొనసాగించడం జరిగినది.

ఎలాంటి ముట్టడి, బంద్ పిలుపులు లేకున్నా.. విద్యార్థి ,యువజన సంఘాల నాయకుల రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులు చేయడం ఏమీటని ఆయన అన్నారురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో స్నేహ పూరితం ఉన్నప్పటికీ %ూఙఖీ, ూఖూఖీ% నాయకులను వాళ్ల ఇంటి వద్ద నుండి... అక్రమంగా అర్ధరాత్రి అరెస్టులు చేయడాన్ని. తీవ్రంగా ఖండిస్తున్నాం. అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎర్ర కిరణ్. మేడి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ ఒ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 5

తెలంగాణ రాష్ట్ర ఐటి%డ% పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మల్హార్ రావు మండల%శీ% తాడిచెర్ల గ్రామానికి చెందిన నీలం రవళి కి రూ 1,10,000 వేల ఎల్ ఒ సి మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గంలోని మల్హార్ రావు మండల%శీ%లోని తాడిచెర్ల గ్రామానికి చెందిన నీలం రవళి కి చర్మ వ్యాధికి సంబంధించిన( 1,10,000 వేల ఎల్ ఒ సి) నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రూ 1,10,000 వేల ఎల్ ఒ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.



# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..

అక్రమ అరెస్టును ఖండించాలి
సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్..

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 5



నిరుద్యోగ జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం మరియు బొగ్గు బ్లాక్ ల వేలం ఆపాలని సిపిఎం పార్టీ నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలకు వెళ్లకుండా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బందెల రాజు కుమార్ లను మంథని పోలీస్ లు నిన్న సాయంత్రం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాత్రి అంత పోలీస్ స్టేషన్ లో ఉంచి ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని గ్రూప్ 2 లో ఖాళీగా ఉన్న మిగతా పోస్టులన్నీ భర్తీ చేయాలని డిసెంబర్ వరకు పరీక్షను పొడిగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఉద్యోగ నియామకలో ఎలాంటి ప్రక్రియ ప్రారంభించకుండా గత ప్రభుత్వం మాదిరిగానే నిరుద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేసి ప్రవేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు.మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాగును వేలం వెయ్యకుండా సింగరేణికే కేటాయించి తెలంగాణలో సిరుల సంపద నిలయమైన సింగరేణిని కాపాడాలని కోరారు. ఉద్యమకారులను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామికమని విమర్శించారు.అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రజా సమస్యల కొరకు దృష్టి సారించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 40 కుటుంబాలకు దోమతెరలను పంపిణీ చేసిన చర్ల పోలీస్ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు చర్ల సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో చర్ల మండలం కొరకట్ పాడు గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను నిర్వహించడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే 40 కుటుంబాలకు దోమతెరలను పంపిణీ చేశారు.వర్షాకాలం కారణంగా డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అండగా ఉంటూ వారికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇట్టి దోమతెరలను పంపిణీ చేయడం జరిగిందని సిఐ రాజు వర్మ వివరించారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించినట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజు వర్మతో పాటు ఎస్సై నర్సిరెడ్డి. సిఆర్పిఎఫ్,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# క్రాంతి కవితకు ప్రశంస పత్రం

ప్రజా గొంతుక జూలై 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి






శ్రీ శ్రీ కళావేదిక ఇటీవల నిర్వహించిన పర్యావరణానికి మొక్క నాటుదాం... అనే శీర్షికపై కవితల పోటీ నిర్వహించారు.ఈ కవితల పోటీ లో ములకలపల్లి మండలానికి చెందిన రచయిత పి క్రాంతి పాల్గొనడం జరిగింది.క్రాంతి రాసిన కవిత అడవి లేని భూమి అంధకారమే... అనే కవితా టాప్ 10 లో నిలిచింది.రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 400 మంది కవులు పాల్గొని రాసిన కవితలో ఈ రచయితకు అరుదైన గౌరవం దక్కింది.ఈ క్రమంలో ఆయనకు ఆ సంస్థ శుక్రవారం ప్రశంస పత్రం అందజేసింది.క్రాంతి కి గతంలో కూడా అనేక సార్లు కవితల పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా క్రాంతి ని పలువురు అభినందించారు.

## ఆదివాసులు పట్టా భూములకు రక్షణ కల్పించాలి.పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో మడకం రాజశేఖర అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన ఆదివాసి చట్టాలు ఉన్నప్పటికీ పటిష్టమైన అమలుకు నోచుకోవడం లేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు భద్రాచలం సబ్ కలెక్టర్లుగా ఐఏఎస్ ఆఫీసర్లుగా నియమించబడి షెడ్యూల్ ప్రాంత ఆదివాసి చట్టాలపై అవగాహన కలిగి పరిపాలన కొనసాగించి కొద్దో గొప్ప ఆదివాసులకు న్యాయం చేశారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులు పట్టా భూములకు రక్షణ లేకుండా పోయిందని వలస గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆదివాసుల భూములను దొడ్డి దారిన తప్పుడు పత్రాలను సృష్టించి ఏద్దే చ్ఛగా ఆక్రమిస్తా ఉంటే ఐటిడిఏ పీఓకు మొరపెట్టుకున్న ఆదివాసి పట్టాదారుడికి భూమిని అప్పగించే ప్రయత్నం చేయనందున నిరుత్సాయస్థితిలో ఆదివాసులు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అశ్వాపురం మండలంలో ఉయ్క లక్ష్మికి వారసత్వ పట్టా భూమి 0.17 కుంటలు భూమిలో రేకుల షెడ్డు నిర్మిస్తా ఉంటే ఆ భూమికి సంబంధంలేని గిరిజనేతరుడు ఆ భూమిని ఆక్రమించుటకు ప్రయత్నం చేస్తూ ఆ ఆదివాసి మహిళను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యవహారంలో ఉన్న అధికార యంత్రాంగం మొత్తం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.యొక్క కార్యక్రమంలో పాయం సన్యాసి.కనితి సోమరాజు. పూణేం బాబురావు. కనితి మల్లయ్య. బీ రబోయిన అరుణ. గొంది శ్రీలత. బీరబోయిన శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో వాకర్స్ తో కలిసి ముచ్చటించిన ఒడితల ప్రణవ్.



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో ప్రతినిత్యం వందలాదిమంది ప్రజలు వాకింగ్ చేస్తూ ఉంటారని, వారి సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హుజరాబాద్ నియోజకవర్గ ఇంచర్జి వొడితల ప్రణవ్ తెలిపారు.

శుక్రవారం హుజురాబాద్ హై స్కూల్ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ లో వాకర్స్ తో కలిసి మాట ముచ్చట పెట్టారు.

ఈ సందర్భంగా పలువురు వాకర్స్ డ్రైనేజీ తో పాటు ట్రాక్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా లైటింగ్ను ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ప్రణవ్ సౌకర్యార్థం ట్రాక్ ని ఏర్పాటు చేస్తామని అనంతరం డ్రైనేజీ తో పాటు లైటింగ్ సమకూర్తాన్ని హామీ ఇచ్చారు.

# పార్టీ ప్రజాసంఘాల విస్తరణ కై నడుం బిగించండి

**సిపిఐ శ్రేణులకు కు దిశా నిర్దేశం చేసిన పల్లా వెంకటరెడ్డి**




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా వ్యాపితంగా సిపిఐ పార్టీ విస్తరణకు మరియు ప్రజా సంఘాల నిర్మాణానికి సిపిఐ శ్రేణులు ఉద్యమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన పార్టీ కార్యవర్గం కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విద్యార్థి, యువజన, రైతు, వ్యవసాయ,మహిళా, కార్మిక రంగాలను విస్తరింప చేయటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హమాలీ ట్రాక్టర్ ఆటో డ్రైవర్స్ భవన నిర్మాణ కార్మిక రంగాలను క్షేత్రస్థాయిలో నిర్మించడం ద్వారా అనేకమంది యువ నాయకులు తయారవుతారని, జిల్లాలోని అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయటం సులభతరం అవుతుందని ఆయన ఉద్బోధించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, కలసి రాని చోట ఇతర పార్టీలతో అవగాహన కుదుర్చుకోవాలని, సాధ్యమైనంతవరకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ సర్పంచి ఎంపీటీసీలు గెలుచుకొని క్రియాశీలకంగా మారాలని, జూలై చివరి వరకు అన్ని మండల జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసుకొని అవసరమైన చోట కొత్త నాయకత్వాన్ని ఇముడ్చుకోవాలని, గతంలో వివిధ వామపక్ష పార్టీల్లో పనిచేసినా వారిని తిరిగి ఎర్ర జెండా దరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని తద్వారా పార్టీ బలోపేతానికి ప్రణాళికలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఆగస్టు నెలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేయను అని ఆగస్టు 22, 23 మరియు 24 తేదీలలో హనుమకొండలో రాష్ట్రస్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పల్లా వెంకటరెడ్డి తెలియజేశారు.

ఈ సమావేశానికి యల్లావుల రాములు అధ్యక్షత వహించగా, జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్ ప్రసంగించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, ఉస్తేల నారాయణరెడ్డి యల్లంల యాదగిరి, ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు,కంబాల శ్రీనివాస్,బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు,పోకల వెంకటేశ్వర్లు,దేవరం మల్లీశ్వరి, అనంతుల మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, ఉప్పతల కోటమ్మ, రెమిడాల రాజు, చేపూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అండగా కదం తొక్కిన విద్యార్థి సంఘ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ వన్ పోస్టుల 1:100 ప్రకారం నిర్వహించాలని. గ్రూప్-2 పోస్టుల సంఖ్యను పెంచి రీ నోటిఫికేషన్ నిర్వహించాలని డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని పోస్టుల సంఖ్యను పెంచాలని హైదరాబాదులోని టీజీపీఎస్ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన విద్యార్థి సంఘ నాయకులను వీణవంక ఎస్సై తోట తిరుపతి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ నిర్బంధాలతో నిరుద్యోగుల తరఫున పోరాటం చేస్తున్న ఉద్యమాలను అణచలేరని కలబోలి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనియెడల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు మేధావులు అందరిని ఏకం చేసుకుని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల హక్కుల సాధనకై పోరాటాలు చేస్తుంటే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తుంటే కనీసం పట్టించుకోకుండా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను,ఎమ్మెల్సీలను కొనుగోలుపై శ్రద్ధ సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు మీ పాలన ఇలానే కొనసాగితే భవిష్యత్తులో మీ ఉద్యోగాలు ఊడదీసే దాకా నిరుద్యోగులు నిద్రపోరని హెచ్చరించడం జరిగింది. బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఆవుల తిరుపతి యాదవ్,అప్పని హరీష్ వర్మ , రాపర్తి అఖిల్ గౌడ్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ లను అరెస్టు చేయడం జరిగింది.

# నిరుద్యోగుల పక్షాన గలమై గర్జించిన బీజేవైఎం

## నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం అధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ప్రజా గొంతుక /జులై 05(తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరు.నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి బీజేవైఎం నాయకులు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్ మాట్లాడుతూ....గత ప్రభుత్వం బీఆర్ఎస్ మోసం చేసిందని నిరుద్యోగులంతా కలిసి కాంగ్రెస్ ను గెలిపించారని చెప్పారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నిరుద్యోగులను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, నిరుద్యోగులు తలుసుకుంటే బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ను ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఇంటికి పంపియడంలో నిరుద్యోగులు ముందుంటారని, ఇకనైనా మేల్కొని నిరుద్యోగులకు,మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని గ్రూప్ 1 మెయిన్స్ కి 1: 50 కాకుండా 1:100 నిష్పత్తి చెయ్యాలి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-2 గ్రూప్ 3 పోస్టులను,పెంచి మరోసారి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ క్రమంలో బీజేవైఎం నాయకులు ఆఫీసులోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు అనంతరం బీజేవైఎం నాయకులను కలెక్టర్ గారికి వెళ్లి మెమరండం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు బీజేవైఎం మండల్ అధ్యక్షులు బుక్క ప్రవీణ్ సిద్దు ముదిరాజ్, వంశీ,యాదవ్ శ్రీను యాదవ్,గోవర్ధన్ రెడ్డి ,నర్సింగ్,రాహుల్,వీరేందర్ రెడ్డి,శామ్,సాయి,రాకేష్,శ్రీనునాయక్,బబ్లు,బన్నీ,తదితరులు పాల్గొన్నారు..






## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి........





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్.......
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మునిసిపాలిటీ , మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నే పర్యటించి డ్రై డేనిర్వహణనుపరిశీలించారు.పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు, ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ, పాత టైర్లు తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పిస్తున్నారా? లేదా అని ప్రజలతో ఆరా తీశారు. అనంతరం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయిఅనేవిషయాలుపరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళ, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తిఎలాజరుగుతుందోవివరించాలన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ యాపర్ల గ్రామ పంచాయత్ భవనాన్ని సందర్శించారు. జీపీ కి సంబందించి అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన పెబ్బేరు మండలం గుమ్మడం, యాపర్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గరపరిశుభ్రతపాటించాలన్నారు.వనపర్తిలోని మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల సందర్శన వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలను ఇంచార్జ్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల ఆవరణలో దోమల బెడద ఎక్కువగాఉందని,విద్యార్థులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని ప్రిన్సిపాల్ తెలపగా, వెంటనే పరిసరాలను శుభ్రపరచి, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. విద్యార్థులకు దోమల బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్, ఆర్డీవో పద్మావతి, అడిషనల్ డిఆర్డిఓ నాగేంద్ర, డి ఎల్ పి ఓ రఘునాథ్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ శేషు, పంచాయతీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల డ్రా ఎంపిక సక్రమంగా జరగలేదు

కావాలని బిఆర్ఎస్ నాయకులు మా ఇంటి ముట్టడికి పంపారు
బిఆర్ఎస్ నాయకులతో తనకు ప్రాణహాని
విలేకరుల సమావేశంలో
బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు ఫైర్




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా ఎంపిక సక్రమంగా జరగలేదని తన ఇంటిపై బిఆర్ ఎస్ నాయకులు ముట్టడికి పంపడం హాస్యాస్పదమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్, వెంకట్రావు కనుసన్నల్లోనే రెండు పడకల ఇళ్ల ఎంపిక ప్రక్రియ జరిగిందని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం ఇండ్లు లేని నిరుపేదలు 16,000 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం రెండు పడకల ఇళ్ల డ్రాలో 804 మందిని ఎంపిక చేశారని, ఇల్లు పూర్తయింది కేవలం 384 నని రెండు పడకల ఇళ్లు కేటాయించిన లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలో ఇంటి నెంబర్ కూడా ఇవ్వకుండా ఎనిమిది నెలలుగామోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రోత్సాహంతో నాటి కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకట్రావ్, మున్సిపల్ కమిషనర్ గా ఉన్న పి, రామానుజుల రెడ్డి ఆగమేఘాల మీద అర్ధరాత్రి 12 గంటలకు డ్రా తీయవలసిన అవసరం ఏమొచ్చిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని గుర్తు చేశారు. 126 సర్వే నెంబర్ లో 40 కోట్ల భూ స్కాం జరిగిందని వాస్తవాలు బయట పెడితే అవాకులు చవాకులు పేలుస్తున్నారని బిఆర్ఎస్ నాయకులతో తనకు ప్రాణహాని ఉందని అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ఇంటిని త్వరలో నాగారం, హైదరాబాద్ ప్రాంతాల్లో పదహారు వేల మంది బిజెపి శ్రేణులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు జగదీశ్ రెడ్డి తనపై 15 కేసులు బనాయించారని భయపడకుండా ప్రజల పక్షాన ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడేందుకు సిద్ధమని తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం,డి అబీద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శులు అర్రూరి శివ, తౌనకనూరి సంతోష్ కుమార్, జిల్లా నాయకులు నూకల శైలేందర్, మంగ్తా నాయక్, బత్తుల బాబు, మీరు సికిందర్,కోడి లింగయ్య, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం పాషా, యువ మోర్చా జిల్లా నాయకులు బొమ్మెర నరేష్,జోగం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



ఉదయం 6:00 గంటలకి సిఐ తన సిబ్బందితో యుక్తంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొత్తపల్లి గ్రామం దగ్గర రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగింది అట్టి ట్రాక్టర్లు తనుగుల గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్ తండ్రి పేరు సమ్మయ్య మరియు పైడిపల్లి శ్రీనివాస్ తండ్రి పేరు మొండయ్య లు అని డ్రైవర్ నిమ్మకాయల ధనుష్ తండ్రి పేరు శ్రీనివాస్ గ్రామం తనుగుల మరియు పైడిపల్లి అరవింద్ తండ్రి పేరు శ్రీనివాస్ గ్రామం తనుగుల లు చెప్పినారు అట్టి ఇసుకకు సంబంధించిన అనుమతి పత్రాలు లేనందున ట్రాక్టర్ల ను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు అని తెలియజేశారు.

## కదులుతున్న ట్రైన్ నుండి క్రింద పడి వ్యక్తి మృతి..



ప్రజగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

శుక్రవారం మధ్యాహ్నం కాజీపేట నుండి మంచిర్యాల వైపు వెళ్లే దానాపూర్ ఎక్స్ ప్రెస్ జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పై వచ్చి కదులుతున్న సమయంలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాస్ అనే 50 సంవత్సరాల వ్యక్తి ట్రైన్ నుండి జారీ క్రింద పడ్డాడు విషయం గమనించిన స్టేషన్ మాస్టర్ జమ్మికుంట 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్న జమ్మికుంట108 అంబులెన్స్ సిబ్బంది వెళ్లి చూడగా తలకు బలమైన గాయం అయినందున మరణించాడని నిర్ధారించారు. అక్కడే ఉన్న ఆర్ పి ఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ రైల్వే పోలీసులకు సమాచారం అందించి మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు%

## డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టారు సౌకర్యాలు మర్చిపోయారు.



అఖిలపక్ష ఐక్యవేదిక.....
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టారు సౌకర్యాలు మర్చిపోయారు. ప్రజా సమస్యలు పట్టని నాయకులు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకోవాలి. చేయము అనుకుంటే పదవి దిగిపోండి. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండే ప్రజలు తమ సమస్యలను ఐక్యవేదికకు ఫోన్ ద్వారా తెలియజేస్తే వెళ్లి పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టారు గాని వారి కనీస సౌకర్యాలు తీర్చడం లేదని మున్సిపాలిటీ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని, పలుసార్లు పలు డిమాండ్లతో వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఎలాంటి సౌకర్యాలు కల్పించలేక పోతున్నారని, అక్కడున్న సమస్యల ప్రధానమైనవి రోడ్లు, మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, శానిటేషన్ ఇవి ఏమీ లేకుండా ఇల్లు మాత్రం ఇచ్చి ఉండమంటే ఎలా ఉంటారని, మున్సిపాలిటీ నుండి ఫ్రైడే ఫ్రైడే అంటూ కార్యక్రమాలు చేస్తున్నారు కానీ డబల్ బెడ్ రూమ్ పక్కల నీళ్ల మడుగులు ఉన్నాయని వాటిని కూడా డ్రై చేయాలని, లేకుంటే మీ పద్ధతులు తప్పని ఒప్పుకోవాలని, కొత్త పాలకవర్గాలు డబుల్ బెడ్ రూమ్ పై దృష్టి పెట్టాలని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలు బందులు ప్రకటిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు గంధం సుమన్, సిపిఎం రాష్ట్ర నాయకులు రాజు, బొడ్డుపల్లి సతీష్, సిపిఐ నాయకులు, డబల్ బెడ్ రూమ్ లో నివాసముండే ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన నవయు సంస్థ




ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

నవయు వ్యవస్థాపకులు మునగపాటి వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ ప్రతాప్ నగర్ పాఠశాల విద్యార్థులకి శుక్రవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ నారోజు మాట్లాడుతూ నవయు సంస్థ నుండి పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చెయ్యడం సంతోషకరమైన విషయం అని పాఠశాల పక్షాన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సంస్థ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



మనోహరాబాద్ 05జూలై(ప్రజా గొంతుక)

భారతీయ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా మనోహారాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు,గ్రామ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర,జిల్లా,మండల,పోలింగ్ బూత్ నాయకులు అందరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని సూచించారు.అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు,కాళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎల్ ప్రభాకర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు కుమ్మరి కృష్ణ,గ్రామ అధ్యక్షుడు కొత్తూరు చిన్న మల్లేష్,బూత్ అధ్యక్షులు ఎల్ శేఖర్ గౌడ్,బిజెవైయం నాయకులు కుమ్మరి నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో06(ఆరుగురు)ఉపాధ్యాయులు బదిలీపై వెళుతున్న సందర్భంగా పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారిని శాలువతో సత్కరించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలే నాగరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## బిజెపి శ్రేణులు ముందస్తుగా అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్




గండీడ్ జులై 5 మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బిజెపి శ్రేణులు కలెక్టర్ ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గండీడ్ బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. బీ.జే.వై.ఎం అధ్యక్షుడు టైగర్ రవీందర్ మాట్లాడుతూ బీ.జే.వై.ఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంలో వైఫల్యం చెందడంతో ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కార్యాలయం ముట్టడించి నిరుద్యోగులకు బి.జే. వై.ఎం అండగా నిలుస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన తర్వాత ఆరు గ్యారెంటీలు కాదు ఆరుగురు ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు హామీలు మరిచి చేరిక మీద దృష్టి పెట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులను మహిళలను రైతులను పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్ల లో అదనంగా పోస్టుల ను పెంచాలని 25 టీచర్ పోస్టులను తో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని అన్ని నియామకాల్లో మహిళ అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలని పోలీస్ కానిస్టేబుల్ నియామకంలో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీ ఓ నంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షాన బీజేవైఎం ఉద్యమం ఆగదని తీవ్రంగా హెచ్చరించారు. జరిగింది నిరుద్యోగుల పోరాటం వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకొని ఆడుతున్న మీ అరాచకాలను ఇంకా మేము సాగనివ్వం. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు గ్రూప్ టు 2 గ్రూప్ 3 డీఎస్సీ పోస్టులు 25000 ఖాళీగా ఉన్నాయని అవి 100 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చి తర్వాత నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండీడ్ మండల బిజెపి అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి జనరల్ సెక్రెటరీ నరహరిరెడ్డి రాజు ఉపాధ్యక్షులు భద్రేశ్వర్ మల్కయ్య బీజేవైఎం అధ్యక్షుడు టైగర్ రవీందర్ బూత్ అధ్యక్షులు కే శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మున్సిపల్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి కి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



పరిగి శాసనసభ్యుడు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి, (విజయ్ కుమార్)

కొడంగల్ నియోజకవర్గం పోతిరెడ్డిపల్లి లో మున్సిపల్ కౌన్సిలర్ కి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో పాటు డిసిసి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రమం నుంచి నేరుగా కోస్గికి హెలిక్యాప్టర్లో వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పోతిరెడ్డిపల్లిలో కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల గోవర్ధన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు గోవర్ధన్ రెడ్డి కుటుంబాని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గురునాథ్ రెడ్డి తిరుపతిరెడ్డి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని గోవర్ధన్ రెడ్డి గారి మరణం కాంగ్రెస్ పార్టీకి ఎంతో నష్టమని వారు ఈ సందర్భంగా తెలియజేశారు

## ఆర్.టి.సి. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలి :: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 5: ఆర్.టి.సి. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఆర్టిసి ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రం లో పాత టీజీ ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ అధి కారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి పోలో కావలసిన బంకు, వాహనాల సర్వీసింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర డిజనింగ్ నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించా లని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఆర్.టి.సి. ఈ ఈ భాస్కర్, డి ఎం సురేష్, డి టి రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వరద నీటి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 5: వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని ఆదేశించారు.ప్రజల నుండి వచ్చిన ఆఫ్ లైన్, ఆన్లైన్, వాట్సప్ ప్రతి దరఖాస్తు లకు ఇన్వార్డ్ చేయాలన్నారు. కార్యాలయాలకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్వీకరించిన తేదీ, పరిష్కారమైన తేదీలు నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులకు పరి ష్కారం చేసి సమయానికి ధృవపత్రాలను ప్రజలకు అందించాలని సూచించారు.ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణా హాని లేకుండా అధి కారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించా లన్నారు.పారిశుద్యం విషయంలో గ్రామమంతా తిరగాలని, ఎక్కడైనా రోడ్ల పై నీరు నిలువ ఉండడం, డ్రైనేజీ మూసుకు పోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వంటివి జరిగిన ట్లయితే వాటిని తొలగించా లని, దోమలు కుట్టకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే, ప్రభుత్వం భూములలో నిర్మాణ పనులు చేపట్టకపోతే అట్టి ప్రభుత్వ భూములను, భవనాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రం లో ఎం పి డి ఓ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి లో టీజీ ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించుటకు స్థలం పరిశీలించారు. వెంటనే బస్టాండ్ నిర్మాణం నకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలని టి జి ఆర్ టి సి అధికారులను, అడ్డంగా ఉన్న 3 విద్యుత్తు స్తంభాలను మార్చలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి, టి.జి.ఆర్.టి.సి. ఈ ఈ భాస్కర్, డి ఎం సురేష్, తహసిల్దార్ వీరాస్వామి, ఎంపి డి ఓ, కృష్ణ ప్రసాద్, ఇంజనీ రింగ్ అధికారులు, ఎం హెచ్ ఓ, ఎం పి ఓ, ఎం ఈ ఓ, ఏ ఓ, సుపర్వేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## అభయాంజనేయ స్వామికి అమావాస్య పూజలు





జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము
ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న తిరుమలయ్య గుట్ట సన్నిధిలో వెలసిన అభయాంజనేయ స్వామికి వనపర్తి జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కుటుంబ సమేతంగా అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా భజనలు నిర్వహించారు. అనంతరం పూజ కు హాజరైన ఆడపడుచులందరికీ పసుపు కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో వనపర్తి జిల్లా తిరుమలయ్య గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి నెలలో చివరి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు. జిల్లాకు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పట్టణానికి సంబంధించిన బిజెపి నాయకులు పలుమార్లు నియోజకవర్గ నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. దాంతోపాటు వనపర్తి నుండి పెబ్బేరు కు వెళ్లే అటవీ ప్రాంతం మార్గంలో 58 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 5 గుంటల స్థలాన్ని కేటాయించి అక్కడ పర్యాటక కేంద్రంగా మార్చాలని వారు కోరారు. వనపర్తి నియోజకవర్గ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భక్తులు అందరూ కలిసి తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిగా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి రాయన్న సాగర్ కడమంచి శివ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు

ప్రజా గొంతుక సీఈవో మధు కృష్ణ సార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

ఈ యొక్క గ్రూపులో నా మిత్రులు నాతోపాటు ప్రజా గొంతుక రిపోర్టర్స్ గా వర్క్ చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను ముందుగా గత రెండున్నర సంవత్సరాల నుండి నన్ను ప్రోత్సహిస్తూ ముందుకు నడుపుతున్నటువంటి యజమాన్యానికి మరియు సీఈఓ మధు కృష్ణ సార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానుఇట్లు మీ చిక్కిరి శ్రీకాంత్ మహేశ్వరం నియోజకవర్గం ప్రజా గొంతుక రిపోర్టర్




## తాత్కాలిక ఎమ్మార్వో గా తిలక్ కుమార్ రెడ్డి

గోపాల్ పేట్: ప్రజా గొంతుక వనపర్తి జిల్లా....

వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట్ మండల రెవెన్యూ ఆఫీసర్ గా తిలక్ కుమార్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తాత్కాలిక ఎమ్మార్వో ఫుల్ అడిషనల్ చార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. మధనపురం డిప్యూటీ తహసీల్దర్ గా పని చేస్తున్న ఆయన్ డిపుటేశన్ పై కలెక్టర్ కార్యాలయంలో సిసిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో పనిచేసిన ఎమ్మార్వో శ్రీనివాసులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు.



## బీఆర్ఎస్‌కు మరో భారీ షాక్



ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లోకి...
ప్రజా గొంతుక పెద్దపల్లి :

కారు దిగిన దండే విఠల్, భానుప్రసాద్, దయానంద్, ప్రభాకర్‌రావు, మల్లేశం, సారయ్య రేవంత్ నివాసంలో అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత పార్టీ మారిన నేతలుబీఆర్ఎస్‌కు మరో భారీ షాక్మండలిలో 12కు చేరిన కాంగ్రెస్ బలం బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా 'కారు' దిగిపోతున్నారు. హస్తం గూటికి చేరుతున్నారు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. దండే విఠల్, భానుప్రసాద్, బుగ్గారపు దయానంద్, ప్రభాకర్‌రావు, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్యలు అధికార పార్టీలో చేరారు. వీరంతా గురువారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఆయన ఢిల్లీ నుంచి రావాల్సిన విమానం ఆలస్యమైంది. అర్ధరాత్రి దాటింది. అప్పటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రేవంత్ నివాసంలోనే ఉన్నారు. ఢిల్లీ నుంచి రాగానే ఆయనతో భేటీ అయ్యారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల చేరికతో శాసనమండలిలో కాంగ్రెస్ బలం 12కు చేరింది. మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది అందులో భాగంగానే బీఆర్ఎస్ సభ్యులను ఆకర్షిస్తోంది. గతంలో రాజకీయ పునరేకీకరణ అంటూ కేసీఆర్ చూపిన బాటలోనే ఇప్పుడు రేవంత్ కూడా పయనిస్తున్నారు తన ప్రభుత్వానికి ఢోకా లేకుండా ఏర్పాట్లు చేసుకుంటున్నారు ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టారు. శాసనమండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా.. 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెసకు ప్రస్తుతం ఆరుగురు సభ్యులున్నారు. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఇద్దరు సభ్యులు కూడా అధికార కాంగ్రెస్ తరపునే ఉంటారు. మొత్తం 8 మంది అవుతారు. తాజాగా ఆరుగురు చేరడంతో కాంగ్రెస్ బలం 14కు చేరుతుంది అవసరమైనప్పుడు వామపక్ష టీచర్ ఎమ్మెల్సీ మద్దతు కూడా కాంగ్రెసకే ఉండే అవకాశం ఉంది. ఇక కాంగ్రెసకు మరో ఐదారు సీట్లు ఉంటే మెజారిటీ దక్కుతుంది. బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు వీరు బీఆర్ఎసతో కలిసి పనిచేసే అవకాశం లేదు అప్పుడు కీలక బిల్లుల విషయంలో రేవంత్ సర్కారుకు ఊరట లభిస్తుంది.

## స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ను విజయవంతంగా నిర్వహించాలి



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ను విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో స్టాప్ డయేరియా నిర్వహణ ప్రణాళికను లిడి.ఎం.అండ్ హెచ్. ఓ డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కృపా బాయిలిలు వివరించారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు ఉన్న 62,700 మంది పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని, ఇందు కోసం జిల్లాలో 93,600 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అదే విధంగా డయేరియాతో బాధపడే వారికి జింక్ ట్యాబ్లెట్స్ అందించేందుకు గాను 13,300 జింక్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ, జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రెగ్యులర్ గా చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల చాలా వరకు రోగాలను నివారించే అవకాశం ఉంటుందని, ఈ అంశాన్ని ప్రజలలో విస్తృతంగా తీసుకొని వెళ్లేలా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. ప్రతి రోజు టాయిలెట్ ఉపయోగించిన తర్వాత, ఇంటిని శుభ్రం చేసిన తర్వాత, వంట చేసే ముందు, ఆహారం తినే ముందు మనం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ లో భాగంగా డయేరియా చికిత్స నిమిత్తం 5సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, డయేరియాతో బాధపడే వారికి జింక్ ట్యాబ్లెట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల ద్వారా విస్తృతంగా డయేరియా నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల పెరుగుదలను పరిశీలించి డయేరియా కారణంగా పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలకు ఓఆర్ఎస్, డయేరియాతో బాధపడే వారికి జింక్ ట్యాబ్లెట్స్ పంపిణీ చేయాలని, గత నాలుగు నెలల సమయంలో డయేరియాతో బాధపడిన 5 సంవత్సరాల వయసు లోపు పిల్లల జాబితా అందించాలని అన్నారు. ఆరు నెలల వయస్సు వచ్చేవరకు పిల్లలకు తల్లిపాలు అందించాలని గర్భిణీ స్త్రీలలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పిల్లలకు కాచి, చల్లార్చిన నీళ్లు తాగించాలని తల్లులకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించాలని, జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్స్, పాఠశాలలు మొదలగు ప్రదేశాలలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, పట్టణాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా టాయిలెట్ వినియోగం, చేతులు కడుక్కోవడం, సురక్షిత మంచినీరు మాత్రమే త్రాగడం వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ , జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ల పెంపు కోసమై, వికలాంగులు రాస్తారోకో..!




కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా..

కోహెడ/సిద్దిపేట జులై.05 (ప్రజా గొంతుక):-
ఎం.ఆర్.పి.ఎస్ మంద కృష్ణ ఆదేశాల మేరకు వికలగుల హక్కు పోరాట సమితి సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.. వికలాంగులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. వికలాంగులకు ఎన్నికల ముందు హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వికలాంగులకు 4,016/- పింఛన్లు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6016/- అందజేస్తామని, హామీ ఇచ్చి నెలలు గడుస్తోంది. ప్రభుత్వం వెంటనే పింఛన్ల పెంపు ప్రక్రియను ప్రారంభించి, అలాగే వికలాంగుల ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి. యస్ నాయకులు, వికలగుల హక్కు పోరాట సమితి సిద్దిపేట జిల్లా కమిటీ నాయకులు, అనుబంధ వికలాంగుల సంఘాల వికలాంగులు కార్యకర్తలున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఆధ్వర్యంలో సంకినేని ఇంటి ముట్టడి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం అధ్యక్షుడు షేక్ నయూం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఇంటిని ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతి నిధి సంకినేని వరుణ్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఎంపిక సక్రమంగా జరగలేదని మాట్లాడటం అన్యాయమని విమర్శించారు. 804 మంది లబ్ధిదారులు ఉన్నామని వీరిలో 50 మంది వికలాంగులము ఉన్నామని, కిరాయిలు కట్టలేక నిరుపేదలుగా జీవనాన్ని కొనసాగిస్తున్నామని వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సముచితం కాదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను రద్దు చేస్తామని మాట్లాడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలమైన మాకు సహకరించకుండా ఇలా ఇబ్బంది కలిగించడం మానుకోవాలని మాకు ఎవరైతే సహకరిస్తారో వారికే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మంథని డివిజనల్ పంచాయతీ అధికారిని సరెండర్ చేసిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి :
పెద్దపల్లి జిల్లా మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ ను కమీషనర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ కార్యాలయానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.శంకర్ సేవలు సంతృప్తికరంగా లేవని భావించిన కలెక్టర్ ఆయనను సరెండర్ చేసి పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి. వేణు గోపాల్ కు మంథని డివిజనల్ పంచాయతీ అధికారి పోస్టుకు ఇన్చార్జిగా నియమించారు.



# పర్యాటక రంగం అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా తెలంగాణలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం

మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాలకు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు. అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. అనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు. అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూనల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన, అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధితో పాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కొన్ని దేశాల్లో వనరులు లేకపోయినప్పటికీ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యధిక వనరులు ఉన్నాయని, వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని పర్యాటక రంగాన్ని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేసేందుకే నేడు నల్లమల్లలు స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పురాతన సంపద,కళలు ఉన్నాయని వాటిని ఆ దిశగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని,పురాతన కట్టడాలు, కొండలు,గుట్టలు,పురాతన గొప్ప దేవాలయాలు,పురాతన కళా సంపద ఉన్నాయని,పర్యాటకులను రప్పించే ప్రదేశాలు చాలా ఉన్నాయని,పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, లభిస్తాయని తద్వారా రాష్ట్రానికి ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. టూరిజం మరియు ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యాచరణ రూపొందించ నున్నట్లు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ, అడవులలోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగా ఆయా ప్రదేశాలను అభివృద్ధిని చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. పచ్చదనంతో ప్రసిద్ధి గాంచిన నల్లమల్లను టూరిజం హబ్బుగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రదేశాలను సందర్శించినట్లు, నల్లమల్ల అడవి ప్రాంతంలో గల బౌరాపూర్ టెంపుల్, పరహాబాద్ లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందని, ఇలాంటి ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు నల్లమల్ల ప్రాంతంలో అనేకంగా ఉన్నాయని కావున నల్లమల్ల అడవి ప్రాంతం టూరిజం హబ్ గా,టూరిజం డెస్టినేషన్ గా ఉండబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి,పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డి.ఎఫ్.ఓ రోహిత్,ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.















## జమ్మికుంట లో స్నూకర్ పాయింట్ ను ప్రారంభించిన ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్నూకర్ పాయింట్ ను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైనటువంటి స్నూకర్ పాయింట్ గేమ్ గ్రామీణ ప్రాంతాలలో సైతం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చాలామంది యువకులు ఈ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనగంటి మల్లయ్య సుంకరి రమేష్ మొలుగూరి సదానందం సతీష్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్లు కౌన్సిలర్లు బొంగోని వీరన్న, సలీం, పర్లపల్లి నాగరాజు, తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు...

ప్రజా గొంతుక ఓదెల :




తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో పిలవాలని, గ్రూప్ 2,3 ఉద్యోగాలు పెంచాలని, డీస్సీ పోస్టులు పెంచాలని, నిరుద్యోగ సంఘాలు ఈరోజు టీజీప్స్సి ముట్టడి మరియు వివిధ కార్యక్రమాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, పొత్కపల్లి పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున 3.30 కి వారి గృహానికి చేరుకొని బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, మరియు హిందు వాహిని మండల అధ్యక్షుడైన శాతల కుమార్ ను ముందస్తు అరెస్టు చేశారు.

## భీమదేవరపల్లి మండల బీజేపీ కి తీరని లోటు

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి



బీజేపీ మండల ప్రదాన కార్యదర్శి గోదల సంపత్ హఠాన్ మరణం బిఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ మరియు మాజీ మంత్రివర్యులు బీజేపీ జాతీయ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి . రావు పద్మ గారు ఫోన్ లో పరామర్శించి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు గొదల సంపత్ భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గోదల సంపత్ మీద బీజేపీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఆ తరువాత అయన మాట్లాడుతు భీమదేవరపల్లి మండల ప్రధానకార్యదర్శి గోదల సంపత్ కొత్తకొండ గ్రామంలో జన్మించి టీడీపీ పార్టీ లో అనేక సంరాలు పోరాటం చేసి గత 6 సంవత్సరాల నుండి బీజేపీ జెండా పట్టుకొని అనేక ప్రజా సమస్య ల మీద పోరాటం చేస్తు ప్రయాణం సాగిస్తున్నారు .ఎంపీ ఎలక్షన్ లల్లో బండి సంజాయ్ కుమార్ గెలువాలని కొత్తకొండ గ్రామం లో తనవంతు కృషి ఎంతో ఉంది అని తెలియజేసారు. పార్టీ లో ప్రతి ఒక్కరిని కళవిక తో ఉండేది. అని భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల నాయకులు దిగ్భ్రాంతికి గురి అయినారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్. జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్.గద్ద సమ్మయ్య. హుస్నాబాద్ టౌన్. రూరల్. అక్కణపేట మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్. వెల్దండి రాజేందర్ ప్రసాద్. రామంచ మహేందర్ రెడ్డి. జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు. ఊసకోయిల కిషన్. ప్రధానకార్యదర్శి గుండెల్లి సదానందం. శ్రీరామోజు శ్రీనివాస్. అంబీర్ కవిత. వేణు. కర్ణాకర్.పిల్లి రవి. అయిత సాయి. దొంగల రానప్రతాప్ . బొజ్జపురి పృథ్వి. రాంబాబు. కంకల సదానందం. పొదపర్తి రమేష్. తదితరులు పాల్గొన్నారు

## నాటిన ప్రతి ఒక్క మొక్కని విధిగా సంరక్షించాలి...

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

ప్రజా గొంతుక పెద్దపల్లి :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా అర్పిలతో కమిషనర్ ఆకుల వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,, పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికి మున్సిపల్ నర్సరీల ద్వార హోమ్ ప్లాంట్స్ క్రింద ఆరు మొక్కలు పూలు,పండ్లు మరియు నీడ నిచ్చే మొక్కలను ఇండ్లలో. పంపిణీ చేయాలని అలాగే ఆవెన్యూ ప్లాంటేషన్ ద్వార ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు మందిరాలు,కమ్యూనిటీ హాల్స్ మరియు స్మశాన వాటికలు చెరువు కట్టల పైన రోడ్ల వెంబడి ఎస్సారెస్పీ కాలువల పైన మొక్కలు నాటాలని అలాగే మొక్కలు నాటే సందర్భంలో విద్యుత్ లైన్ల క్రింద కానీ మంచినీటి పైప్లైన్ల పైన గాని నాటకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు విధిగా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత సంబంధిత వార్డ్ ఆఫీసర్స్ మరియు మెప్మా ఆర్పీలు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని అలాగే ప్రతి ఇంటికి అందించిన మొక్కలను విధిగా ఇంటి యజమానులతో నాటించి నాటిన మొక్కలను రిజిస్ట్రార్ నందు రికార్డు చేస్తూ వాటి బాధ్యత ఇంటి యజమానులతో పాటు మున్సిపల్ సిబ్బంది మరియు ఆర్పీలు బాధ్యత వహించాలని అన్నారు ఇంత చక్కటి బృహత్తరమైన కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించినచో వారిపై శాఖపరమైన చర్యలు గైకొనబడునని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మరియు మున్సిపల్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:




ఏఐవైఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైన కాదని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏనమల నవీన్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరైనది కాదని ఏఐవైఎఫ్ నాయకులని వెంటనే విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలకు పిలుపునిస్తామనీ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు నిరుద్యోగుల డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం పై రివ్యూ నిర్వహించారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం డిసిసిబి చైర్మన్ మార్నింగ్ రవీందర్రావు , ఆదేశాల మేరకు నెక్కొండ డిసిసిబి బ్యాంకులో శుక్రవారం ఏజీ ఎం పి కృష్ణమోహన్ బ్యాంకు సిబ్బంది మరియు పి ఎసి ఎస్ కార్యదర్శి తో రివ్యూ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం ప్రవేశపెట్టామని ఇందుకు గాను 8.10% అత్యధిక వడ్డీ చెల్లించనున్నామని అందుకోసం బ్యాంకు సిబ్బంది పిఎ సి ఎస్ కార్యదర్శులు డిపాజిట్లు విధివిగా సేకరించాలని, ఆయన అన్నారు అలాగే రుణమాఫీ కోసం అర్హులైన రైతులు ఆన్లైన్లో ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని సకాలంలో రుణాలు చెల్లించాలని రైతులకు నూతనంగా సౌకర్యం కల్పించాలని బ్యాంకులో డిపాజిట్లను పెంచాలని అంశంపై రివ్యూ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నెక్కొండ డిసిసిబి బ్యాంక్ ,మేనేజర్ ఎం రజిత, ఈ తిరుపతి, బ్యాంకు సూపర్వైజర్ జి నితిన్ , సహకార సంఘాల కార్యదర్శులు నెక్కొండ కార్యదర్శి మొడెం సురేష్, సూరిపల్లి కె వీరస్వామి, రెడ్లవాడ ఎం జనార్దన్, అమినాబాద్ పి రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన దేవుల బదిలీపై వెళ్లడంతో నూతనంగా వచ్చి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తుప్పలి ఆనంద్ కుమార్, సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎంఈఓ హబీబ్ అహ్మద్, దోమ ఎంఈఓ హరిచందర్, కాంప్లెక్స్ జిహెచ్ఎం శరత్ కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న దేవుల, నూతనంగా విచ్చేసిన ఆనంద్ కుమార్ కు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..పాఠశాల అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటయ్య, ఆంజనేయులు, చంద్రయ్య, సీఆర్పీ కృష్ణయ్య, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అరెస్టు

మనోహరాబాద్ 05జులై(ప్రజా గొంతుక)




నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ చలో కలెక్టరేట్ చేపట్టిన బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలైనటువంటి నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలన్నారు. బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం కాంగ్రెస్ రాక్షస పాలనకు నిదర్శనమని,అక్రమ అరెస్టులు ఎన్ని చేసిన బీజేపీ నాయకులు,కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో బీజేపీ పోరాటం ఉధృతం చేస్తుందన్నారు. ముందస్తు అరెస్టులో రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,సందా ఐలయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి,పాగాల అజయ్,సింగం. శ్రీకాంత్,శ్రీశైలం యాదవ్,లక్ష్మణ్ సింగ్ ఠాకూర్,బక్క వెంకటేష్ గౌడ్,కాళ్లకల్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, నాయకులు కుమ్మరి నాగరాజ్,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ నిరుద్యోగులకు మద్దతుగా సత్యాగ్రహ దీక్ష

### - బీ ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష

ప్రజా గొంతుక పెద్దపల్లి :



పెద్దపల్లి పట్టణం లోని పెద్దపల్లి శంతినగర్ లో శుక్రవారం నిరుద్యోగులకు ఉద్యోగాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బి ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంట్లోనే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఉష మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పడం జరిగింది ఎన్నికల తర్వాత అసలు జాబ్ క్యాలెండర్ లేదు నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం అంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తత్వం వలన విద్యార్థులకు భరోసా లేకుండా పోయింది

యువకులందరికీ ఉద్యోగాలు ఇస్తాం అటు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

టిఎస్పి జిపిఎస్ గ్రూప్– 2 పోస్ట్ ఫోన్ చేయండి గ్రూప్ –1 ఎగ్జామ్ లో 1 ఈస్టు 50 ప్రకారం తీసుకునే బదులు 1 ఈస్ట్ 100 నిష్పత్తి ప్రకారం మెయిన్స్ కి సెలక్షన్ చేసుకోండి అంటున్నారు ఈ మాట నిరుద్యోగులు అన్నమాట కాదు ఈ మాటలు అక్షరాల ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నమాట అధికారం చేతిలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను పట్టించుకోవడం లేదు ఇప్పుడు ఏమైపోయినాయ్ మీ మాటలు? హామీలు? ఎన్నికల ముందు మీరు చెప్పిన మాటలకు సమాధానం ఎవరు చెప్తారు అంటూ ప్రశ్నించారు.

మోసపూరితమైన మాటలను నమ్మి ఏ యువకుడైతే ఓటు వేసి గెలిపించుకున్నాడో ఇప్పుడు ఆ యువకుడే ఆగ్రహానికి గురి అవుతున్నాడు ఈ తెలంగాణ యువకుల ఆగ్రహం ఎట్లుంటుందో చూస్తున్నారు రేవంత్ రెడ్డి మీరు నేను ముఖ్యమంత్రిని కదా నన్నేం చేయలేరు అని అనుకుంటున్నారేమో కానీ మిమ్మల్ని గెలిపించిన ఆ యువకులే నేడు మర్లబడితే అధికారంలో ఉన్న కూర్చుని వదిలేసి వెళ్ళిపోవాల్సి వస్తుంది నేడు విద్యార్థుల సమస్యలు వినిపించుకోవడం లేదు వారి సమస్యలు వినిపించుకోవడానికి వస్తే ముళ్ళకంచెలు వేస్తారా వేలాది మంది పోలీసులను అడ్డుగా పెట్టి వారి సమస్యలను వినలేకపోయారు పోలీస్ అధికారులను ఉపయోగించుకోవడం ఇలా కాదు ఎన్నో అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయి వాటిని ఆపడానికి పోలీస్ అధికారులను వినియోగించుకోండి అంతేగాని విద్యార్థుల సమస్యలను చెప్పుకోడానికి వస్తే వారిని ఆపడానికి కాదు అని చెప్పడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం యువకులను పట్టించుకోవడం లేదు అని యువకుల పక్షాన బిఆర్ఎస్ నాయకులను మేము పోరాడితే శాంతియుతంగా చేస్తున్న మా పోరాటాన్ని ఆపడానికి నేడు అక్రమ అరెస్టులు చేస్తున్నారు మేము ఈ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నది అక్రమ అరెస్టులు చేయడానికి కాదు అంటూ నిరుద్యోగుల డిమాండ్లు వారి సమస్యలు నెరవేర్చాలంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి సామాజిక వర్గం నుండి బొంకూరి సన్నీ మద్దతుగా నిలిచారు, బి.ఆర్.ఎస్ కౌన్సిలర్లు మరియు యువకులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు 5000 వేల రూపాయలు విలువగల నోట్ బుక్స్ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ముందస్తు అరెస్టు. విడుదల




వలిగొండ జులై 5 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో పిలవాలని, గ్రూప్ 2,3 ఉద్యోగాలు పెంచాలని, డీస్సీ పోస్టులు పెంచాలని, నిరుద్యోగ సంఘాలు శుక్రవారం టీజీపీస్సు ముట్టడి మరియు వివిధ కార్యక్రమాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో, వలిగొండ.పోలీసులు శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు.ఎల్లంకి మహేష్. ఇంటికి వచ్చిన పోలీసులు ఎల్లంకి మహేష్ ను ముందస్తుగా అరెస్టు చేసి శుక్రవారం ఉదయం విడుదల చేశారు అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజును కూడా అరెస్ట్ చేసి విడుదల చేశారు

# ఆర్.ఎం.పి, పి.ఎం.పి నూతన కమిటీ ఎన్నిక

## నస్పూర్ కమిటీ అధ్యక్షుడిగా పరుష సతీష్

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, నస్పూర్: మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ టౌన్ తెలంగాణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నస్పూర్ నూతన ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రెండు సంవత్సరముల కాల పరిమితి కొనసాగుతుందని, ఎన్నికల అధికారిగా కుంచాల శంకరయ్య, కొయ్యల రాజు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా పరుష సతీష్, ఉపాధ్యక్షులుగా బిరుదుల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బియ్యాల లక్ష్మణ్, ఉపప్రధాన కార్యదర్శిగా బొద్దున శ్రీధర్, కోశాధికారి బిట్ల వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులుగా కుంచాల శంకరయ్య, ఆటకం శ్రీనివాస్, కొయ్యల రాజు, ఈసీ నెంబర్ బి. అశోక్, మరియు సభ్యులు కే. శ్రీనివాస్, బి. సుధాకర్, సిహెచ్. మహేష్, ఎం. రాజయ్య, యు. రాజేశం, జె. సత్యం, వి. రాజయ్య, ఈ. శ్రీనివాస్, ఎన్. సుధాకర్, సింగని వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా


ఈరోజు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు పోలీస్ స్టేషన్రికార్డులనుపరిశీలించారు.పలు కేసుల వివరాలను గురించి ఎస్సై జయన్న,రామరాజులనుస్వయంగాఅడిగితెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనితెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు ఎప్పటికప్పుడు రోజువారి పురోగతి సి సి టి ఎన్ ఎస్ నందు అప్లోడ్ చేయవలెను అన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు హెడ్ కానిస్టేబుల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల ద్వారా మోసలకు పాల్పడుతున్న....

- వారిని అదుపులోకి తీసుకోని విచారణ

- 33 లక్షల 10,వేల నగదు స్వాధీనం.



ప్రజా గొంతుక పెద్దపెల్లి :

సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ సమీపంలో ఎస్ఐ లు లు శ్రావణ్ కుమార్ , నరేష్ ల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఒక వాహనం ఏమో హెచ్ -01 %-% ఏవి-1377 వాహనం ఆపి అందులో ఉన్న ముగ్గురు యువకులను ప్రశ్నించగా సరైన సమాదానం చెప్పకుండా ఉండడంతో అనుమానం వచ్చి వాహనం తనిఖి చేయగా వాహనంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక బ్యాగులో చూడగా అధిక మొత్తంలో డబ్బులు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని బ్యాగ్ లలో ఉన్న 33 లక్షల పదివేల రూపాయలు స్వాదినం చేసుకోని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) తెలిపారు.

## నేర విధానం..

పట్టుబడిన వారు ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ అయినా 55 క్లబ్ , తిరంగా యాప్, 82 లాటరీ యాప్ ల ద్వారా బెట్టింగ్ పెడుతూ, ఆ యాప్ లను సోషల్ మీడియా వేదికలైన ఇంస్టాగ్రామ్, టెలిగ్రామ్ యాప్ ల ద్వారా ఫాలోవర్స్ కి బెట్టింగ్ యాప్స్ లింక్స్ పంపుతూ వాడిని ఆడేలా ప్రోత్సహిస్తూ ఆ యాప్ ని అమాయక ప్రజలు ఆడేలా ప్రత్యక్షంగా వాటిని ప్రమోట్ చేస్తూ వాటి ద్వారా ఆ డబ్బులు సంపాదిస్తున్నారు. విరు అందులో భాగంగా బెట్టింగ్ యాప్ లో వీరి అకౌంట్ కు జమాయిన డబ్బును యూఎస్ డిటి యు ఎస్ డి టి(యౌనటేడ్ స్టేట్ డిపార్మెంట్ అఫ్ ట్రేసరి) ద్వారా బెట్టింగ్ యాప్ నుండి హైదరాబాదులో ఉన్న 55 క్లబ్ , తిరంగా యాప్, 82 లాటరీ యాప్ ద్వారా వచ్చే డబ్బును మార్చి గుర్తు తెలియని మనీ ట్రేడర్స్ ద్వారా ఆ డబ్బుని తీసుకొని హైదరాబాదు నుండి గోదావరిఖనికి వస్తుండగా మార్గమధ్యంలో పోలీసులు వారు పట్టుకొన్నారు. ఇట్టి కేసు కు సంబందించి ఇంకా ఎవరి ఎవరికి సంబంధం ఉన్నది అనే పూర్తీ విచారణ కొనసాగుతుంది. అని తెలియజేశారు.

# అక్రమ అరెస్టులతో నిరుద్యోగ ఉద్యమాన్ని ఆపలేరు

## కులకచర్ల మండలంలో బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

### బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్


కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరుద్యోగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమనీకి బయలుదేరకుండా బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్ ని స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్ట్ లు ఎన్ని చేసినా నిరుద్యోగుల కలెక్టర్ ముట్టడిని ఎవరు ఆపలేరని హెచ్చరించారు.మా డిమాండ్స్: గ్రూప్-1 మెయిన్స్ కీ 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి.2)గతంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్-2 లో 783 పోస్ట్ లను 2000 కి పెంచాలి.3) గ్రూప్-3 1365 పోస్ట్ లను 3000లకు పెంచాలి.డిఎస్సీ , గ్రూప్- పరీక్షల మద్య ఒక వారం కూడా వ్యవధి లేక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు, ఆ మీ వ్యవధిని పెంచాలి.4)గ్రూప్-2,3 సిలబస్ కామన్ ఉన్నందున, నవంబర్ లో జరగనున్న గ్రూప్-3 అనంతరం



గ్రూప్-2 పరీక్షను డిసెంబర్ కీ వాయిదా వేయాలి.5)ఉపాధ్యాయుల ప్రమోషన్ దృష్ట్యా భారీగా ఏర్పడ్డ ఖాళీలను పరిగణలోకి తీసుకుని ఈ తాజా డిఎస్సీ నోటిఫికేషన్ లో అదనపు ఖాళీలు కలిపి మెగా డిఎస్సీ నిర్వహించాలి, టెట్ పరీక్ష అయిపోయి కనీసం నెల రోజులు గడవక ముందే డీఎస్సీ పెట్టడం వలన నూతనంగా క్వాలిఫై అయినా టెట్ అభ్యర్థులకు డీఎస్సీ రాయడంలో ఇబ్బందులు ఉన్నాయి కావున 2 నెలలు పోస్టోపాన్ చేయాలి.6)ఉద్యోగ నియామక అనంతరం బ్యాక్ లాగ్ ఖాళీలు ఏర్పడకుండా రెండవ లిస్ట్ ప్రకటించి నియామకాలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రమేష్ తదితరులు ఉన్నారు.

# రోగాలకు నిలయంగా త్రాగునీటి బావి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెద్దిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలు త్రాగునీటికి వాడే బావిలో బస్తా సంచులు చెత్తా,చెదారం దర్శనమిస్తున్నాయి. అసలే వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది బావి చుట్టూరు పాకురు పట్టి అపరిశుభ్ర వాతావరణాన్ని తలిపిస్తుంది ఆశ్చర్యం ఏమిటంటే పంచాయితీని పరిశుభ్రం గా ఉచ్చాల్సిన అధికారులే పంచాయతీ ఆఫీసునీ చెత్త కుప్పలా మార్చారు ఆఫీస్ ఆవరణలో ఎక్కడ చూసినా చెత్తా చెదారమే గ్రామంలో కంటే పంచాయతీ ఆఫీస్ లోనే చెత్తా,చెదారం ఎక్కువగా కనిపించడమే అధికారుల పనితీరు,వారి నిర్లక్ష్యం ఎలా ఉందో కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీలోని సమస్యలను బావిలోని చెత్తా, చెదారాన్ని తొలగించి గ్రామస్తులకు పరిశుభ్రమైన నీటిని అందించాలని సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కలిసిన ఇండ్లు కోల్పోయే బాధితులు



## ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కొండూరు రోడ్డు విస్తరణలో భాగంగా స్థానికంగా నివాసం ఉంటూ భూమిని,ఇండ్లను కోల్పోతున్న బాధితులు మరియు కొండూరు రోడ్ లోని దుకాణదారులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కలిసి మున్సిపల్ అధికారులు 66 ఫీట్ల విస్తీర్ణంతో రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారని దానివల్ల స్థానికంగా నివాసముంటున్న వాళ్లు పూర్తిగా ఇండ్లు కోల్పోయే పరిస్థితి ఉందని,అదేవిధంగా ఈ రోడ్డు లో దుకాణదారులు కూడా తీవ్రంగా నష్టపోతామని వారికి విన్నవించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటానని మరియు ఎవరికి ఎక్కువ నష్టం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటానని అప్పటివరకు ఎవరు భయాందోళనకు గురికావద్దని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో మొగుదాల రమేష్ గౌడ్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి దాకోజి లక్ష్మీనారాయణ చింతల తిరుమలరెడ్డి గంగాపురం శ్రీనివాస్ దాడి సురేందర్ బొబ్బిళ్ళ శ్రీరాములు బొబ్బిళ్ళ ధనుష్ మామిడి రాములు యాట ప్రవీణ్ పాశం వెంకయ్య రేష్మ దాకోజి అజయ్, కిరణ్ రాజాపేట అశోక్ రాజాపేట మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాలకు ఆదర్శం భరతమాత మండల సమాఖ్య

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి

మండల సమాఖ్యపై అవినీతి ఆరోపణలు తగదు

సమాఖ్య అధ్యక్షులు పోలు రజిత, ఏపీఎం దేవానంద్








జిల్లాలో మహిళ సంఘాలకు ఆదర్శంగా నడుస్తున్న భరత మాత మండల సమాఖ్యను వ్యక్తిగత కక్షలతో అప్రతిష్టపాలు చేయవద్దని సమైక్య మండల అధ్యక్షులు పోలు రజిత, ఏపీఎం దేవానంద్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమదేవరపల్లికి చెందిన పి.లత అనే మహిళ సోమవారం మండల సమాఖ్యపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజావాణిలో పిర్యాదు చేశారన్నారు. ఆమె గత 15ఏండ్ల క్రితం నవజ్యోతి గ్రామైఖ్య సంఘంలో నుండి బయటకు వచ్చిందని, ఇప్పుడు మళ్లీ సంఘంలో తీసుకోవాలంటే సంఘం సభ్యులు ఒప్పుకోలేదన్నారు. కొత్త సభ్యలతో నూతన సంఘం చేస్తామని తాము చెప్పిన అనవసర రాద్దాంతం చేస్తున్నారన్నారు. వ్యక్తిగత కక్షలతో మండల సమాఖ్య మంచిపేరును చెడగొట్టద్దన్నారు. భరతమాత మండల సమాఖ్యకు రెండుసార్లు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు వచ్చాయని గుర్తుచేసారు. ఆదర్శవంతమైన మండల సమాఖ్యపై నిరాధార ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. ఏదైనా ఆరోపణలకు ఆధారాలు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి పేద మహిళను సంఘాలలో చేర్పించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయడమే సమాఖ్య లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు బాల సుందర్, నాగమణి, సదానందం, సతీష్, కరుణాకర్, వివోఏ లు పులి సరళ, రాణి, కవిత, మహిళా సంఘాల సభ్యురాల్లు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి

డా యం.రాజీవ్,ఎం.డి.
కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- నీట్ పరీక్ష లీకేజీ విషయంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేపట్టాలని డా యం.రాజీవ్, ఎం.డి.కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకే సెంటర్ లో ఆరు నుంచి ఏడు మందికి 720కి 720 మార్కులు రావడం పేపర్ లీకేజ్ అయింది అనడానికి బలాన్ని చేకూర్చుతున్నట్లు అభిప్రాయపడ్డారు. సీబీఐ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేసే దర్యాప్తు సంస్థ అని అలాంటప్పుడు లీకేజీ వ్యవహారంలో కేంద్రం సీబీఐ ఎంక్వైరీ చేపట్టడం ఎందుకని ప్రశ్నించారు. కాబట్టి వెంటనే జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేపట్టి నీట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. మరోవైపు ప్రశ్న పత్రాలు అందించడంలో ఆలస్యం చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బాధ్యత వహించకుండా గ్రేస్ మార్కులు కలపడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ లీకేజీ వ్యవహారంలో లక్షల మంది విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని పరీక్ష రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు సుప్రీంకోర్టులో పదుల సంఖ్యలో పిటిషన్లు వేసినట్టు గుర్తు చేశారు. గతంలో నిర్వహించిన ఎంసెట్ మాదిరిగానే రాష్ట్రాలకు వైద్య విద్య సీట్లను భర్తీ చేసుకునే అవకాశం కల్పించాలని డా యం.రాజీవ్,ఎం.డి.కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ కేంద్రాన్ని కోరారు.



# ధాన్యం చాటున దగా.అధికారులు లోతుగా దర్యాప్తు చేసేనా ?

కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఒకరిపైనే చర్యల ?
వందల కోట్ల కుంభకోణంలో అసలు కథ నడిపిందెవరు?
రఘురామ ఏజెన్సీ పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన రమేష్ పైన అధికారుల చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ?
200 కోట్ల కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ అయిన వారిపై చర్యలు ఉంటాయా ఉండవా ?
హుజురాబాద్ నియోజకవర్గం లో డి ఫ్లాట్ లో ఉన్న మిల్లర్లకి ధాన్యాన్ని ఎలా ఇచ్చారు?

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



వారు దొంగలు కారు దొరల్లాగా బ్రతుకుతున్నారు కానీ అసలైన దొంగలు వీరే, కష్టపడరు శ్రమించరు నెమటోడ్చరు మోసం చేయడంలో నిపుణులు, బయటికి మాత్రం పెద్ద పెద్ద రైస్ మిల్లులు కనిపిస్తాయి లోపల మాత్రం అంత దొంగ వ్యాపారాలే, వీరు దొరల్లాగా బ్రతుకుతారు కానీ అసలైన దొంగలు వీరే, సంబంధిత అధికారులు కూడా వీరితో చేతులు కలిపి అందిన కాడికి దండుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు కాబట్టి అయ్యా సీఎం గారు సీఎంఆర్ ఈ దందాపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మోసం చేసిన వారి ఆస్తులను రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ వ్యాపారానికి హుజురాబాద్ కేంద్రంగా తయారైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి, దీనికి తోడు రాజకీయ నాయకులు హస్తం కూడా ఉందని సమాచారం. ఆదాయ పన్ను శాఖ అధికారులు సంబంధిత ప్రభుత్వాధికారులపై ఐటి దాడులు చేస్తే నమ్మలేని నిజాలు ఎన్నో బయటపడతాయని పలువురు చర్చించుకుంటున్నారు. దీనితోపాటు జిల్లా పాలన అధికారి ఈ కుంభకోణంపై దృష్టి సారిస్తే బాగుంటుందని,ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున ధాన్యాన్ని పొంది దాన్ని విక్రయించి కొందరు రైస్ మిల్లర్లు కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో హుజురాబాద్ కేంద్రంగా ఈ దందాకు పాల్పడిన ఓ వ్యాపారి వ్యవహారం స్థానికంగా సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. ఆ వ్యాపారికి సివిల్ సప్లై లో సమీప బంధువు ద్వారానే ఇవన్నీ ఇంత పెద్ద కుంభకోణం చేయగలిగాడా?"రఘురామా"అనే ఏజెన్సీ పేరుతో అనతి కాలంలోనే కోట్ల రూపాయలకు ఎదిగిన వ్యాపారి ప్రభుత్వ ధాన్యాన్ని పెద్ద ఎత్తున పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. దీని విలువ రూ.200 కోట్లకు పైగానే ఉంటుందని భావిస్తున్నారు. కొద్ది సంవత్సరాల క్రితం నామమాత్రంగా చిన్న వ్యాపారిగా వ్యాపారాన్ని ప్రారంభించిన ఇతను అనతి కాలంలోనే కోట్లాది రూపాయలు సంపాదించినట్టుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏడాది. ప్రభుత్వ నుండి బినామీ పేర్లతో ధాన్యాన్ని పొందడం దాన్ని అమ్ముకోవడం ద్వారా సదరు వ్యాపారి కోట్ల రూపాయలు అర్జించినట్టుగా ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం నుండి ధాన్యాన్ని పొందిన వ్యాపారి దాన్ని బియ్యంగా పట్టించి ఎఫ్ సి ఐకీ ప్రభుత్వానికి లెవీగా పెట్టాల్సి ఉంటుంది. కానీ ఆ ధాన్యాన్ని బియ్యంగా పట్టించి ప్రభుత్వానికి పెట్టకుండా కోట్లు కూడా పెట్టుకున్నట్లు సమాచారం..జిల్లాలో పెద్దపెద్ద మిల్లర్ల కంటే ఘనుడు..!అధికారులకు ప్రలోభాలకు గురిచేసి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారా? అనే ప్రశ్న పునరావృతం కాక మానదు. పక్కదారి పట్టించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్టు సమాచారం, హుజురాబాద్ చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ధాన్యం విలువ రూ.200 కోట్ల వరకు ఉంటుందని అంచనా, తద్వారా తక్కువ సమయంలోనే కోట్లాది రూపాయలు అర్జించినట్టుగా ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాపారి ఎక్లాస్ పూర్, చింతలపల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు కొనుగోలు చేసినట్టు తెలుస్తోంది. సూరారం వద్ద ఒక గోదామును, హైదరాబాదులో పాల స్టోరేజీ ప్లాంట్ ను, స్థానికంగా రెండు రైస్ మిల్లులను, చొప్పదండిలో ఒక రైస్ మిల్లును కొనుగోలు చేసినట్టు ప్రచారం జరుగుతోంది, హైదరాబాదులో అపార్ట్మెంట్లు, రెండు ఫార్చునర్ కార్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. చొప్పదండితో, తాడికల్ లోని మిల్లుల్లో తన ఏజెన్సీకి వచ్చిన ధాన్యాన్ని ఇచ్చిన విలువ చేసి, తదనంతరం విక్రయించినట్లు సమాచారం. ఇందులో ఎక్కువ శాతం ఆస్తులు బినామీ పేర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. ఇతనికి గతంలో కొంతమంది ప్రజాప్రతినిధులు సివిల్ సప్లై జిల్లా ఆఫీసులో సమీప బంధువు కూడా సహకరించినట్టు తెలుస్తోంది.ఇటీవల ప్రభుత్వ ధాన్యాన్ని తీసుకొని లెవీ పెట్టని వ్యాపారులపై సివిల్ సప్లై, విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ అధికారులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసింది. జిల్లాకు చెందిన మారుతి అనే వ్యాపారిపై ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదయింది. అయితే మారుతి కంటే ఎక్కువగా ధాన్యాన్ని హుజురాబాద్ వ్యాపారి విక్రయించినట్టుగా తెలుస్తోంది. అయితే హుజురాబాద్ వ్యాపారి ఎంత ధాన్యం తీసుకున్నారు.? ఏ ఏ ఏజెన్సీల పేరు మీద తీసుకున్నాడు.? ప్రభుత్వానికి ఇప్పటివరకు పెట్టింది ఎంత.? ప్రభుత్వం నుండి తీసుకున్నది ఎంత.? గత నాలుగైదు ఏళ్లలో ప్రభుత్వానికి ఎంత బియ్యం బాకీ ఉన్నాడు.? అన్న విషయాలు అధికారులు బయటికి తీయాల్సి ఉంది. కాగా హుజురాబాద్ కేంద్రంగా మరికొందరు వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వ ధాన్యం విక్రయించినట్టుగా ప్రచారం జరుగుతోంది. హుజురాబాద్ లో జరిగిన అక్రమ వ్యాపారంపై అధికారులు ఒక నివేదికను విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇతనికి ప్రభుత్వం నుండి వచ్చిన ధాన్యాన్ని రికవరీ చేస్తారా లేదా అన్నది లక్ష డాలర్ల ప్రశ్నగా మారింది. ప్రభుత్వ ధాన్యాన్ని పెద్ద ఎత్తువ కొల్లగొట్టి కోట్ల రూపాయలు వెనుకేసుకున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బొగ్గు బ్లాకు కేటాయించాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గుబావుల వేలం రద్దు చెయ్యాలి...

ప్రజా గొంతుక పెద్దపెల్లి :







కేంద్ర బిజెపి ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని, రాష్ట్రంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకు సింగరేణికి కేటాయించాలని తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు సిపిఎం ,(సిపిఐ ,సిపిఐ (ఎం.ఎల్)న్యూ డెమోక్రసి మరియు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు (ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీ సీఐటీయూ హెచ్ఎంఎస్. ఐఎఫ్టియు. బి ఆర్ టి యు.- ఐ ఎఫ్ టి యు. ఐ ఎన్ టి యు సి. ఏఐయు టి యు సి) డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా వామపక్ష పార్టీలు,కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ,,సింగరేణి సంస్థ బ్రిటిష్ కాలంలోనే హైదరాబాద్ స్టేట్లో ప్రభుత్వరంగ సంస్థగా ఉంది. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సంస్థ. కార్మికుల కష్టార్జితంతో లాభాల్లో కొనసాగుతున్నదని అన్నారు. సింగరేణి కేంద్ర రాష్ట్రాలకు డివిడెంట్స్, పన్నుల రూపంలో ప్రతి సంవత్సరం సుమారు రూ.8,000 కోట్లు చెల్లిస్తున్నదని బిజెపి పరిపాలించిన పది సంవత్సరాల కాలంలో రూ.49 వేల కోట్లకు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించింది. ఇలాంటి సంస్థను ప్రైవేట్పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నది. మైన్స్ మినరల్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్స్) యాక్ట్లోని సెక్షన్ 17(ఏ) ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు బొగ్గు బ్లాకులు కేటాయించాలని అన్నారు. కానీ కేంద్రం ప్రభుత్వరంగ సంస్థ సింగరేణికి బొగ్గు బ్లాకులు కేటాయించకుండా వేలంలో సింగరేణి కూడా పాల్గొనాలని చెబుతున్నది. గతంలో వేలంలో బొగ్గు బ్లాకులు కూడా ప్రైవేటు వారికి ఇవ్వడం వలన నష్టపోయాము, సింగరేణి డబ్బులతో కొత్తగూడెం నుండి సత్తుపల్లికి రూ.1,000 కోట్లతో రైల్వే ట్రాక్ కోసం, ఎక్స్ ప్లోరేషన్ కోసం ఖర్చు పెట్టి సింగరేణికి కేటాయించకుండా వేలంలో పెట్టారు. కోయగూడెం ఓసి త్రీ బ్లాకు, సత్తుపల్లి ఓసి త్రీ బ్లాకులను మైనింగ్ అనుభవం లేని అరబిందో కంపెనీకి కట్టబెట్టారు. గతంలో 15 బ్లాకులు సింగరేణికి పర్మిషన్ ఇవ్వకుండా వేలంలో పెట్టి బిజెపి తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. 1/70 పరిధిలో ఉన్న కోయగూడెం బ్లాక్ త్రీని ప్రైవేట్ వారికి ఇవ్వడం చట్ట వ్యతిరేకం,అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్లో భాగంగా బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ ద్వారా 2025 నాటికి సుమారు 28,747 వేల కోట్లు సంపాదించాలని చూస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా జెన్కో, ట్రాన్స్కోల ద్వారా బకాయిలు రూ.30 వేల కోట్లు సింగరేణికి చెల్లించకుండా ఉన్నది. లాభాల్లో ఉన్న సింగరేణిని, వంద సంవత్సరాల పాటు బొగ్గు నిల్వలు కలిగి ఉన్న గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రైవేటు సంస్థలు పాగా వేయాలని చూస్తున్నారు. రానున్న పది సం?రాలలో సగం బొగ్గు బ్లాకులు మూతపడిపోతున్నాయి. కొత్త బ్లాకులు కేటాయించకపోతే సింగరేణి పూర్తిస్థాయిలో ప్రైవేటువారి చేతుల్లోకి వెళ్తుందని, తెలంగాణకు సింగరేణి బొగ్గు బంగారంగా ఉంది. ఒకనాడు లక్ష మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి కల్పించింది. కాంట్రాక్ట్ పద్ధతిని అమలు చేశాక నేటికీ 40 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు 26 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తున్నది. కోల్ బెల్టు పరిధిలోని ఆరు జిల్లాలోని లక్షలాదిమందికి పరోక్షంగా ఉపాధిని ఇస్తూ నిరుద్యోగ సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు బావుల ప్రైవేటీకరణ వల్ల సింగరేణికి, తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నదని అన్నారు.సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, శ్రావణపల్లి బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థకు కేటాయింపు కోసం పోరాడాలని అన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం సింగరేణి వేలాన్ని వెంటనే ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు,మహేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు సీపెల్లి రవీందర్,కల్లెపల్లి అశోక్ ,జిల్లాల ప్రశాంత్,ఆర్ల సందీప్,సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,నాయకులు లెనిన్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి,మెండే,శ్రీనివాస్,భిక్షపతి,డి.కొమురయ్య,విజయ్ కుమార్ రెడ్డి,లరవీన్,ఖాజా,నాగమణి,ఐఎఫ్ టి యు ఎల్లయ్య,రాజకుమార్ విశ్వనాథం,అశోక్,రమేష్,ఏఐటీయూసీ కదారి సునీల్,వైవీ రావు,వామపక్ష పార్టీలు కార్మికసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవు,ప్రచారక,సేవాసమితిఆధ్వర్యంలోగోమాతకు ప్రత్యేక పూజలు.

గో,ప్రచారసమితి,సభ్యులు గాయత్రి శ్రీనివాసులు
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గంవడ్డేపల్లిమున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ శ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవాలయంనందుజ్యేష్ఠఅమావాస్యసందర్భంగా గో ప్రచారక సేవా సమితి ఆధ్వర్యంలో, గోమాతకు,సమితిఅధ్యక్షులు,సభ్యులు పూజారి వినయ్ కుమార్ చేతుల మీదుగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరంగోమాతగురించి అర్చకులు వినయ్ కుమార్,విపులంగావివరించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈకార్యక్రమంలోచలమయ్య,మాణిక్యం.వెంకటేష్, దొంతు వెంకటేష్, రామచంద్రులు,రాముడుకృష్ణుడు, కే కృష్ణుడు, ఇటుకూరి పూర్ణిమ, దొంతు కుమారి, శాంత, రజిత, సుభాషిని, తదితరులుపాల్గొన్నారు.

# పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు మంత్రి పదవి ఇవ్వాలి

మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్



ప్రజాగొంతుక,చౌడాపూర్: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం, మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్ ఓ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పరిగి ప్రాంతం నుండి ప్రజల పక్షాన రాష్ట్ర అవతరణ కొరకు అహర్నిశలు కృషి చేశారు. పదవుల కొరకు కొంతమంది నాయకులు పార్టీలు మారిన, నమ్ముకున్న పార్టీని, ప్రజలను వదలకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, రైతు బాంధవుడు ప్రజల అభిమాన నాయకుడు పరిగి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రి మండలిలో చోటు కలిపించి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎందుకంటే పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లోనే వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉండి పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు అన్నారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కొరకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి అహర్నిశలు కృషి చేశారు.ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో నాలుగు స్థానాలకు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకునే విధంగా కష్టపడినారని పేర్కొన్నారు.జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలను అధిక మెజారిటీతో గెలిపించిన ఘనత కూడా రామ్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు.జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలి, పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో టిఆర్ఆర్ కు మంత్రి వర్గంలో చోటు కలిపించాలి.కాబట్టి వికారాబాద్ జిల్లా తరపున కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకునేది ఒక్కటే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ తరుపున వారు డిమాండ్ చేశారు.

# మదర్ థెరిసా సేవ సదనం నందు అన్న వితరణ

ప్రజాగొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వాస్తవ్యులు వాడపల్లి శివ నాగ బాబు పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ శోభారాణి మరియు అక్క బావలు పరశురాం యామిని మల్లికా మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.

వాడపల్లి శివ నాగబాబు నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు, నీవు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మంచి జ్ఞానం ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లలు దేవుని ప్రార్థిస్తున్నాము. వాడపల్లి శోభారాణి మీ కుమారుడు శివ నాగ బాబు పుట్టినరోజు మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని ముందుగా కేక్ కట్ చేసి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి - ఎస్ఎఫ్ఐ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకొవడం జరిగింది.కళాశాల గ్రౌండ్ లో మట్టి కుప్పలు ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది జరుగుతుందని అదేవిధంగా కళాశాల లో ఉన్నటువంటి చెట్ల చుట్టూ, గ్రౌండ్ ను పరిశుభ్రం గా ఉండేందుకు ప్రత్యేకంగా ఒక స్వీపర్ కేటాయించాలని, మంచి నీటి సమస్య ను పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ కు మరియు మున్సిపల్ చైర్మన్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తీగుల్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్, మండల నాయకులు మహేష్, మణికంఠ, వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడిలా ఆర్థిక సహాయం.. అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో నాలుగు గాళ్ళ బాలమ్మ (70) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సామాజిక సేవాకర్త కోడూరు శివకుమార్, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మల్ల సిద్ధి రాములు, చెవిటి సోమయ్య, చెవిటి రామయ్య, నాంపల్లి పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ రేక్కాడితే గాని డొక్కాడని గ్రామ సపాయి కార్మికుడు దాసు కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం




సెమ్స్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు శ్రీ వర్ధన్. అర్జున్ లు మొన్న జరిగినటువంటి ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ఐదవ ఆరవ ర్యాంక్ సాధించడం పట్ల పాఠశాలలో స్కూల్ ఆచార్య మాతాజీల సమక్షంలో. ప్రధాన కారణ ఉపాధ్యక్షులు శ్రీ రాయచోరి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా. స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు మెడల్ సర్టిఫికెట్ తో పాటు 500. పారితోషకం అందించడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు చదువుకొని రాష్ట్రస్థాయిలో మరిన్ని ర్యాంకులు సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన చార్యుడు కే మల్లేష్. స్కూల్ సిబ్బంది. విద్యార్థి విద్యార్థియునులు. పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పుట్టినరోజు వేడుకల్ని ఎంతో ఆర్భాటంతో జరుపుకుంటున్న ఈ రోజుల్లో, దానికి విభిన్నంగా,పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నేత గిద్దెల రమేష్, కూతురు జోష్నా, పుట్టినరోజు వేడుకలు చంపక్ హిల్స్ లోని అతిధి గృహంలో అనాధ పిల్లలకు అన్నదానం పండ్ల పంపిణీ చేసి కేక్ కటింగ్ చేశారు, అనంతరం కాంగ్రెస్ నేత రమేష్ మాట్లాడుతూ తన కూతురు పుట్టినరోజు వేడుకలను అతిధి వసతి గృహంలో పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆ వసతి గృహంలోని పిల్లలకు తన వంతు సహాయ సౌకర్యాలు నిరంతరం ఉంటాయి అని అన్నారు.